జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

రంగారెడ్డి | ఆదివారం 9 నవంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

- విజయసాయిరెడ్డి వ్యవహారంలో రెండు పరిణామాలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి
- కొన్ని నెలల కిందట విజయసాయిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు
- అయితే ఆయన వ్యవసాయం చేసుకుంటానని చెప్పుకొచ్చారు
- కానీ అనూహ్యంగా లిక్కర్ స్కాం కేసులు అనధికారిక అప్రూవర్‌గా మారారు



# వైసీపీ గూటికే విజయిసాయి?



**లిక్కర్ స్కామ్ కేసులో సాక్షులుగా ఉన్న ఆయన అల్లుడు పిటిషన్ వేయడం ఏంటి?**

**వాంగ్మూలం వెనక్కి తీసుకోవాలని కోరడం ఏంటి?**

**ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ**

**నెల్లూరు**

విజయసాయిరెడ్డి యూటర్న్ తీసుకున్నారా? జగన్మోహన్ రెడ్డికి దగ్గర అవుతున్నారా? లిక్కర్ స్కామ్ కేసులో సాక్షులుగా ఉన్న ఆయన అల్లుడు పిటిషన్ వేయడం ఏంటి? వాంగ్మూలం వెనక్కి తీసుకోవాలని కోరడం ఏంటి? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. విజయసాయిరెడ్డి వ్యవహారంలో రెండు పరిణామాలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి. విశాఖ బీచ్ ను విధ్వంసం చేశారని ఆయన కుమార్తె కంపెనీ పై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. జీవీఎంసీ కి నష్టపరిహారం చెల్లించాలని ఆదేశాలు ఇచ్చింది. అదే సమయంలో లిక్కర్ స్కాం కేసులో సాక్షులుగా ఉన్న రోహిత్ రెడ్డి, శరత్ చంద్రారెడ్డి ప్రత్యేక దర్యాప్తు బృందానికి ఇచ్చిన వాంగ్మూలాలను వెనక్కి తీసుకోవాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కొన్ని నెలల కిందట విజయసాయిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. అయితే ఆయన వ్యవసాయం చేసుకుంటానని చెప్పుకొచ్చారు. కానీ అనూహ్యంగా లిక్కర్ స్కాం కేసులు అనధికారిక అప్రూవర్ గా మారారు. ఆయన ఇచ్చిన సమాచారంతోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై కేసుల నమోదు, అరెస్టులు జరిగాయని అంతా భావించారు. కానీ ఇటీవల విజయసాయిరెడ్డి ఫుల్ సైలెంట్ అయ్యారు. కనీసం ఎక్కడ ఉన్నారో కూడా తెలియడం లేదు. గతంలో విజయసాయి రెడ్డి అల్లుడు రోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు శరత్ చంద్రారెడ్డి లిక్కర్ స్కామ్ దర్యాప్తు చేస్తున్న సిట్ కు వాంగ్మూలం ఇచ్చారు. తమ కంపెనీల ద్వారా లిక్కర్ స్కాం నగదును చలామణి చేశారని.. అందులో రూపాయి కూడా తాము సంపాదించలేదని చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఆ వాంగ్మూలాన్ని వెనక్కి ఇప్పించాలని కోర్టులో వారు పిటిషన్ దాఖలు - మిగతా3లో

# కుప్పం దశ మార్చే ప్రాజెక్టులు



**ఒకేరోజు 7 పరిశ్రమలకు శంకుస్థాపన చేసిన చంద్రబాబు**

**హిందాల్కో, మదర్ డైరీ సహా పలు దిగ్గజ సంస్థల రాక**

**ఈ పరిశ్రమలతో 22,330 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి**

**త్వరలో మరో 8 కంపెనీలు, రూ.6,339 కోట్ల పెట్టుబడులు**

**కుప్పాన్ని ఇండస్ట్రియల్ హబ్‌గా తీర్చిదిద్దుతామన్న చంద్రబాబు**

**హంద్రీ-నీవా నీటితో పారిశ్రామిక అవసరాలు తీరుస్తామని హామీ**

**అమరావతి**

ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. పారిశ్రామిక ప్రగతికి పెద్దపీట వేస్తూ, ఒకే రోజు ఏకంగా ఏడు భారీ పరిశ్రమలకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. రూ.2,203 కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చే ఈ పరిశ్రమల కోసం 241 ఎకరాల స్థలం కేటాయించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 22,330 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఒకప్పుడు అత్యంత వెనుకబడిన ప్రాంతంగా ఉన్న కుప్పాన్ని పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు కానున్న ఈ ఏడు సంస్థల్లో దేశంలోని దిగ్గజ కంపెనీలు ఉన్నాయి. ఆదిత్య బిర్లా గ్రూప్‌కు చెందిన హిందాల్కో సంస్థ రూ.586 కోట్లతో మొబైల్, ల్యాప్‌టాప్ వంటి టెక్ పరికరాల విడిభాగాల తయారీ - మిగతా3లో



**మేం ల్యాప్ టాప్స్ ఇస్తే.. వారు గన్స్ ఇస్తున్నారు**

- బీహార్‌కు స్టార్టప్‌లు అవసరం.. 'హ్యాండ్స్ అప్' గ్యాంగ్ కాదు
- ఆర్జేడీ, ఇతర ప్రతిపక్ష పార్టీల టార్గెట్‌గా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ప్రధాని మోదీ
- రాష్ట్ర యువతను గూండాలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు
- జంగిల్ రాజ్ అంటే 'తుపాకులు, క్రూరత్వం, అవినీతి, శత్రుత్వం'


# కురుబలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం

**గుడికట్ల పూజారులకు గౌరవవేతనం అందిస్తాం**

**భైరవానితిప్ప ప్రాజెక్టును మేమే పూర్తిచేస్తాం**

**కేంద్రంతో మాట్లాడి ఆర్ డీటీ లైసెన్సు పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నాం..**

**భక్త కనకదాస జయంతి సభలో మంత్రి నారా లోకేష్**



**అనంతపురం**

తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచిన కురుబ సోదరులను మరువం, గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. శనివారం కళ్యాణదుర్గంలో రాష్ట్ర స్థాయి భక్త కనకదాస 538వ జయంతి సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్త - మిగతా3లో



## మహారాష్ట్రలో భారీ కుంభకోణం

- రూ. 200 కోట్ల విలువైన భూమిని రూ. 3 కోట్లకే దక్కించుకున్న మంత్రి!
- మంత్రి ప్రతాప్ సర్‌నాయక్‌పై ప్రతిపక్షాల ఆరోపణలు
- భయాందర్‌లో నాలుగు ఎకరాల భూమిని తక్కువధరకే కొనుగోలు చేశారని కాంగ్రెస్ నాయకుడి ఆరోపణ
- ఎలాంటి ఫిర్యాదులు రాలేదన్న రెవెన్యూ మంత్రి

# నలుగురు కింగ్‌పిన్స్‌ను గుర్తించాం



- ఎర్రచందనం స్మగ్లర్లకు డిప్యూటీ సీఎం పవన్ హెచ్చరిక
- "ఎర్రచందనం చెట్టు వెనుక ఆధ్యాత్మిక చరిత్ర ఉంది
- వేంకటేశ్వరస్వామి గాయం నుంచి పుట్టిందని పురాణాల ద్వారా తెలుస్తోంది
- ఎర్రచందనం అక్రమ రవాణాపై జిల్లాల ఎస్పీలతో సమీక్ష నిర్వహించాం
- శేషాచలం అడవుల్లో స్మగ్లర్లు దాదాపు 2లక్షల ఎర్రచందనం చెట్లు కొట్టేసి ఉంటారని అధికారుల అంచనా

**తిరుపతి**

ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపుతామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. తిరుపతి జిల్లాలోని మామండూరు అటవీ ప్రాంతాన్ని, మంగళంలోని ఎర్రచందనం గోదామును పరిశీలించారు. తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో అటవీ అధికారులతో సమీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "ఎర్రచందనం చెట్టు వెనుక ఆధ్యాత్మిక చరిత్ర ఉంది. వేంకటేశ్వరస్వామి గాయం నుంచి పుట్టిందని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఎర్రచందనం అక్రమ రవాణాపై జిల్లాల ఎస్పీలతో సమీక్ష నిర్వహించాం. శేషాచలం అడవుల్లో స్మగ్లర్లు దాదాపు 2లక్షల ఎర్రచందనం చెట్లు కొట్టేసి ఉంటారని అధికారుల అంచనా. అక్రమ రవాణాను అడ్డుకునేందుకు టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశాం. స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు ఏపీ, కర్ణాటక మధ్య ఒప్పందం చేసుకుందామని కర్ణాటక సీఎం సిద్ధరామయ్యను కోరాం. ఇప్పటికే ఎర్రచందనం స్మగ్లింగ్స్ - మిగతా3లో



## డిసెంబర్ 1 పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

- మొత్తం 19 రోజులు సమావేశాలు కొనసాగుతాయి.
- ప్రభుత్వ సిఫారసు మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సమావేశాలకు ఆమోదం
- కీలక బిల్లులు, ఆర్థికాంశాలపై చర్చలు, ప్రశ్నోత్తరాలు జరగనున్నాయి
- ప్రతిపక్షాలు అనేక అంశాలపై కేంద్రానికి లోతైన ప్రశ్నలు సంధించే అవకాశం

# కురుబలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం

-మొదటిపేజీ తరువాయి

కనకదాస విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి లోకేష్ మాట్లాడుతూ వారి మాటల్లోనే... తెలుగుదేశం అంటేనే బీసీల పార్టీ. పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలు అన్ని విధాలుగా టీడీపీకి అండగా నిలిచారు. ఇప్పుడు మేము బీసీలను బలోపేతం చేయడానికి అన్నివిధాలుగా కృషిచేస్తు న్నాం. ఈ రోజు చాలా మంచి రోజు. మహా భక్తుడు కనకదాస గారి జయంతి. ఈ సందర్భంగా భక్త కనకదాస విగ్రహావిష్కరణ చేయడం, కనకదాస గారి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడం నా జీవితంలో మార్చిపోలేని రోజు. ఒకే రోజు మూడు పండుగలను కురుబ సోదరులతో కలిసి జరుపుకోవడం నా అదృష్టం. కనకదాస గారు గొప్ప పాటలతో శ్రీకృష్ణుడుని తన వైపు తిప్పుకున్నారు. ప్రజల్లో దైవ భక్తిని పెంచారు, ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. ఆయన జీవితాన్ని ప్రజలకు అంకితం చేశారు. చిన్నతనంలో బాగా చదువుకు న్నారు. సైన్యంలో చేరి యుద్ధాల్లో పాల్గొన్నారు. ఆయన జీవితాన్ని భక్తికి, ప్రజలకు అంకితం చేశారు. ఒక రోజు కనకదాస గారిని ఆయన గురువు నీకు మోక్షం పొందాలని లేదా అని అడిగారు. అప్పుడు కనకదాసు గారు అహంకారం అనేది పోతే మోక్షం వస్తుంది అని చెప్పిన గొప్పవ్యక్తి ఆయన. కనకదాసు గారి జీవితం మనకు స్ఫూర్తి. ఆయన చూపిన మార్గంలో సమాజం నడవాలి.



### భైరవానితిప్ప ప్రాజెక్టును పూర్తిచేస్తాం

భైరవతిప్ప ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది టీడీపీ, పూర్తిచేసేది కూడా టీడీపీనే. జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తాం. కరువుసీమలో కార్ల పంట పండించిన చరిత్ర టీడీపీది. నిరుద్యోగ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించేందుకు ఇప్పుడు పరిశ్రమలు తెస్తున్నాం. జిల్లాలో హార్టికల్చర్ కు సాయం అందిస్తాం. తలసరి ఆదాయంలో 5వ స్థానంలో ఉన్న జిల్లాను 3వ స్థానంలోకి తీసుకొస్తాం. దశాబ్దాలుగా మన జిల్లాలో ఆర్ డీటీ సంస్థ అనేక సేవలు అందిస్తోంది. హాస్పటల్స్, పాఠశాలలు, స్వయం ఉపాధి పరంగా సేవలు చేస్తున్నారు. వారి లైసెన్సు పునరద్ధరణ ఆలస్యమైంది. నేను బాధ్యతగా తీసుకుని కేంద్రంతో మాట్లాడి లైసెన్సును పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకున్నాం.. ఇకపై వారి కార్యక్రమాలను ముందుకు తీసుకెళతాం. బీసీ సోదరులు ఒక విషయాన్ని ఆలోచించాలి. టీడీపీ వల్లే బీసీలకు రాజకీయ స్వాతంత్ర్యం వచ్చింది. 3,132 కి.మీ.లు పాదయాత్ర చేసినప్పుడు ఉపకులాలను కలిశా. మీ సమస్యలను నేరుగా తెలుసుకున్నా, ఆ సమస్యలను పరిష్కరించే వరకు నిద్రపోను. ఫైర్ బ్రాండ్ మంత్రి సవితమ్మ మీకు ఉన్నారు. చెప్పిన పని అయ్యేవరకు ఆమె వదిలిపెట్టరు. బీసీ సంక్షేమ మంత్రిగా ఆమెకు కూడా బాధ్యత ఉంది. ఇచ్చిన హామీలను మనం నిలబెట్టుకోవాలి. ఎంపీ పార్థసారధి కేంద్రంతో పోరాడుతున్నారు, నిధులు తెచ్చేందుకు కష్టపడుతున్నారు. కేంద్రం నుంచి రావాల్సిన సంక్షేమ పథకాలతో కురుబలకు అనుసంధానం చేసి ముందుకు తీసుకెళ్లండి.

### అనంతపురం జిల్లాకు రుణపడి ఉంటాం

ఉమ్మడి అనంతపురం జిల్లాకు మా కుటుంబం రుణపడి ఉంటుంది. ఎన్టీఆర్ ను 3సార్లు శాసనసభకు పంపించింది. నా మామ నందమూరి హరికృష్ణ గారిని ఒకసారి గెలిపిం చారు, మరొక మామ బాలకృష్ణను మూడుసార్లు గెలిపించి శాసనసభకు పంపిన గొప్పనేల అనంతపురం. ఈ నేలకు మేము ఎంతచేసినా తక్కువే. మా జీవితాంతం మీకు రుణపడి ఉంటాం. అనంతపురం అంటే టీడీపీ, టీడీపీ అంటేనే అనంత పురం. టీడీపీని కురుబలు గుండెల్లో పెట్టుకుని కాపాడు కుంటూ వస్తున్నారు. కురుబలకు రాజకీయంగా, ఆర్థికంగా స్వాతంత్యం వచ్చింది టీడీపీతోనే. కురుబ సోదరులు మొదటి నుండి తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్నారు. ఎన్టీఆర్ గారి దగ్గర నుంచి చంద్రబాబు గారి వరకు కురుబలు అంటే ప్రత్యేక ప్రేమ. కురుబలను ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చేసింది టీడీపీ. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వం కురుబ సామాజికవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. కురుబ కార్పొరేషన్ ను టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కురుబ కమ్యూనిటీకి వివిధ సంక్షేమ కార్యక్రమాల కోసం రూ.300 కోట్లు ఖర్చు చేసింది. గొర్రెల కొనుగోలుకు సబ్సిడీ రుణాలు, బీమా కూడా ఇచ్చాం. 50% సబ్సిడీతో 4 లక్షల వరకు రుణసౌకర్యం కల్పించాం. కురుబ కమ్యూనిటీ భవనాలు నిర్మించాం. కురుబ సామాజిక వర్గాన్ని రాజకీయంగా టీడీపీ ప్రోత్సహించింది. ఎస్.రామచంద్ర రెడ్డి గారు 14 శాఖలతో మంత్రిగా, ఎంపీగా పనిచేశారు. బీకే పార్థసారధి ఎంపీగా, ఎమ్మెల్యేగా, జడ్పి ఛైర్మన్ గా పనిచేశారు. సవిత గారు గతంలో కురుబ కార్పోరేషన్ ఛైర్మన్ గా పనిచేసి, నేడు మంత్రిగా పనిచేస్తున్నారు. కురుబ సాధికార రాష్ట్ర సభ్యుడు బస్తిపాటి నాగరాజు గారు ఇప్పుడు కర్నూలు ఎంపీ. అనంతపురం మున్సిపల్ వైస్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, కర్నూలు జడ్పి ఛైర్మన్ బత్తిన వెంకట రాముడు కురుబ సామాజికవర్గానికి చెందిన వారు. చాలా మందికి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పదవులు కూడా లభించాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి కురుబ సవిత, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హిందూపురం ఎంపీ పార్థసారధి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు, గుమ్మనూరు జయరాం, దగ్గుబాటి ప్రసాద్, ఎంఎస్ రాజు, పల్లె సింధూర రెడ్డి, బండారు శ్రావణి, కురుబ కార్పోరేషన్ ఛైర్మన్ దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల వ్యవహారశైలిపై అసంతృప్తి

**గుంటూరు :** ఏపీ క్యాబినెట్ మీటింగ్ జరిగే సమయాల్లో మంత్రుల పనితీరుపై సీఎం చంద్రబాబు తరచూ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు వారి శాఖపై ఏమాత్రం పట్టు సాధించలేని పరిస్థితి నెలకొందని.. పేదలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడంలోను ప్రతిపక్షం నుంచి వచ్చే విమర్శలను గట్టిగా తిప్పికొట్టడంలోను మంత్రుల ఇన్వాల్‌మెంట్ సరిగా ఉండడంలేదనే భావనలో సీఎం ఉన్నారనే గుసగసలు వినిపిస్తున్నాయి. అటు పార్టీ కార్యక్రమాల్లో యాక్టివ్‌గా మంత్రులు పాల్గొనలేకపోతున్నారనే చర్చ పార్టీ నేతల్లో ఉందట. సగం మంది మంత్రులు హైదరాబాద్, వైజాగ్, బెంగళూరులకు షటిల్ సర్వీస్ చేస్తున్నారనే విమర్శలున్నాయట. క్యాబినెట్ భేటీలో మంత్రుల తీరుపై చర్చ:. గత ఆరు నెలల కాలంలో వైసీపీ అధ్యక్షుడు జగన్ రాష్ట్రంలో అక్కడక్కడా పర్యటనలు చేస్తూ.. ప్రభుత్వం పై సంబంధింత శాఖల మంత్రుల పై ఆరోపణలు చేస్తున్నారు. అయినప్పటికీ ఆ శాఖలకు సంబంధించిన మంత్రులు గాని.. మిగిలిన వారు కానీ వైసీపీ నేతల నుంచి, జగన్ చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇవ్వడంలో విఫమలవుతున్నారనే చర్చ టీడీపీలో నడుస్తోందట. ఈ విషయమై ప్రతి క్యాబినెట్ భేటీలోను మంత్రుల తీరుపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేస్తూనే ఉన్నారు.. ప్రజలను అయోమయానికి గురి చేస్తున్న వైసీపీ అధ్యక్షుడు:. వైసీపీ అధ్యక్షుడు జగన్ తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని, వాస్తవాలు ప్రజలకు చెప్పటంలో మంత్రులు వైఫల్యం చెందుతున్నారని చంద్రబాబు అసంతృ వ్యక్తం చేస్తూనే ఉన్నారట. చంద్రబాబు ఎన్నిసార్లు అసంతృప్తి వ్యక్తం చేసినా నేతల తీరులో మాత్రం మార్పు రావడం లేదట. తాజాగా మంత్రుల పై లోకేష్ సైతం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం పార్టీ నుంచి కానీ, మంత్రుల నుంచి కానీ గట్టి కౌంటర్ ఎందుకు ఇవ్వలేకపోయారని అడిగినట్లు టాక్ వినిపిస్తోంది. గ్రీవెన్స్‌సెల్‌ను పట్టించుకోవడం లేదని లోకేష్ ఆగ్రహం:. ప్రతిపక్షంగా వైసీపీ చేస్తున్న ఆరోపణలను మంత్రులు లైట్ తీసుకుంటున్నారనే ఫీలింగ్‌లో ఉన్న నాయకత్వానికి.. టీడీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గ్రీవెన్స్ సెల్‌ను కూడా ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదనే చర్చ నడుస్తోందట. ప్రజాదర్బార్ విషయంలో నారా లోకేష్ కూడా సీరియస్ అయినట్లు చెప్తున్నారు. ప్రజా దర్బార్‌ను గాలికి



వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేసిన యువనేత, అసలు చాలా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు గ్రీవెన్స్ సెల్ నిర్వహించడం లేదని మండిపడ్డారట. ఇటీవల పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన లోకేష్, ఆ ప్రజా దర్బార్ కు వేల సంఖ్యలో ప్రజలు రావడంతో ఆశ్చర్యం వ్యక్తం చేశారట సుమా రు ఐదు గంటల పాటు సమస్యలు విని అసలు ఎందుకు ఈ ఇంతమంది సమస్యలతో పార్టీ కార్యాలయానికి వచ్చారంటే నియోజకవర్గాల్లో పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారట. ఇకపై నియోజకవర్గాల్లో, మంగ ళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించాల్సిందనేని ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. పార్టీ కార్యాలయంలో ప్రజాదర్భార్‌కు మంత్రులు తప్పకుండా హాజరు కావాలిని ఆదేశాలు జారీ చేశారట. ఆ క్రమంలో నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు, రాష్ట్రస్థాయిలో మంత్రులు ప్రజా సమస్యలను పట్టించుకోడంలేదా అనే చర్చ మొదలైందట. మరోవైపు వైసీపీ చేస్తున్న విమర్శల్ని దీటుగా ఎదుర్కొన లేకపోవడం మంత్రుల వైఫల్యంగా మారిందనే టాక్ గట్టిగా వినిపిస్తోంది. 2014 -19 మధ్య కూడా వైసిపి చేసిన ప్రచారాన్ని ధీటుగా సమాధానం చేప్పకపోవడం వల్లే 2019 ఎన్నికల్లో ఓటమి కారణంగా పార్టీ అధిష్టానం భావిస్తుందనే చర్చ కూడా పార్టీ నేతల్లో ఉందట:. గతంలో జరిగిన తప్పిదాన్ని మరోసారి జరక్కుండా చూసుకోవాలని అధిష్టానం భావిస్తుందట. విశాఖపట్నం సమ్మిట్ అయిపోయిన తర్వాత జిల్లాల వారీగా మంత్రులు ఎమ్మెల్యేలతో లోకేష్ సమావేశం కావాలని నిర్ణయం తీసుకున్నారట. ప్రతిపక్ష పార్టీ చేసే ప్రతి విమర్శకి సంబంధిత జిల్లా నుంచి అయితే జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు.. రాష్ట్రస్థాయిలో అయితే ఆ శాఖ మంత్రి, ప్రభుత్వ అధికారులతో వెంటనే రిప్లై ఇప్పించాలని యోచిస్తున్నారట. పార్టీ, ప్రభుత్వం రెండు కలిసి పనిచేసే విధంగా అధిష్టానం కసరత్తు చేస్తుందట. త్వరలోనే ఫాక్ట్ చెక్ పేరుతో టీడీపీ కమిటీ వేయాలని చెప్పి నిర్ణయం తీసుకున్నట్లు నేతలు చెబుతున్నారట. ప్రతి నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలు.. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలు.. దానికి కౌంటర్ గా ఏ రకంగా ముందుకు వెళ్లాలి అనేదానిపై కమిటీ వేసే ఆలోచనలో టీడీపీ ఉందట. టీడీపీ అధిష్టానం కార్యచరణ ఎంత వరకు వర్కౌట్ అవుతుందో చూడాలి

# అభివృద్ధిపైనే ఆశలు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధిపైనే ఫోకస్ పెట్టారు. విడిపోయి నష్టపోయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలని ఏడు పదులు దాటిన వయసులోనూ చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలను ఎవరూ కాదనలేరు. పెట్టుబడుల కోసం ఒక ముఖ్యమంత్రి కాలికి బలపం కట్టుకుని విదేశాల చుట్టూ తిరగడం ఒక్క చంద్రబాబు విషయంలోనే చూస్తున్నాం. ఆయన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి తనకంటూ రాజకీయాల్లో ఒక మార్క్ ను క్రియేట్ చేసుకోవాలని పడుతున్న తపన స్పష్టంగా కనపడుతుంది. అందుకే వయసును, అలసటను లెక్క చేయకుండా ఆయన పనిచేస్తున్నారు. అయితే కార్యకర్తలు మాత్రం చంద్రబాబు పనితీరుపై కొంత అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు గతంలో జరిగిన పొరపాట్లను కూడా గుర్తించడం లేదని కార్యకర్తలే సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. కేవలం అభివృద్ధి సంక్షేమం తమను మరొకసారి అధికారంలోకి తెస్తుందన్న నమ్మకంతో చంద్రబాబు ఉన్నారు. కానీ టీడీపీ కార్యకర్తలు మాత్రం అందుకు విరుద్ధంగా సోషల్ మీడియాలో తమ అభిప్రాయాలను పోస్టు చేస్తుండటం పార్టీలో చర్చనీయాంశమైంది. 1999లో రెండోసారి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు సైబరాబాద్ ను అభివృద్ధిని చేసినప్పటికీ 2004 ఎన్నికల్లో దాని చుట్టు పక్కల పరిధిలో ఉన్న యాభై శాసనసభ నియోజకవర్గాల్లో రాజేంద్ర నగర్ నియోజకవర్గం మినహా మరే చోట టీడీపీ గెలవలేకపోవడాన్ని ఈ సందర్భంగా కార్యకర్తలు గుర్తు చేస్తున్నా 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మరోసారి అమరావతితో పాటు అనంతపురంలో కియా పరిశ్రమను తెచ్చారని, కానీ అమరావతి చుట్టు పక్కలతో పాటు, అనంతపురంలో కియా పరిశ్రమను ఏర్పాటు చేసినప్పటికీ అక్కడ పార్టీ పూర్తిగా 2019 ఎన్నికల్లో చతికలపడటానానికి గల కారణాలను కూడా గుర్తుంచుకోవాలని మరికొందరు కోరుతున్నారు. గతంలో కంటే ఈసారి కాస్త భిన్నంగా చంద్రబాబు అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని కూడా సమపాళ్లలో తీసుకెళుతున్నా వచ్చే ఎన్నికల నాటికి పరిస్థితులు టీడీపీకి అనుకూలంగా ఉంటాయన్న గ్యారంటీ ఉందా? అని కొందరు నేరుగా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా చంద్రబాబు వాస్తవంలోకి వచ్చి కార్యకర్తల సంక్షేమాన్ని కూడా పట్టించుకోవాలని కోరుతున్నారు.

## నలుగురు కింగ్‌పిన్స్‌ను గుర్తించాం

-మొదటిపేజీ తరువాయి

చేస్తున్న నలుగురు కింగ్ పిన్స్‌ను గుర్తించాం. వారిని పట్టుకునేందుకు చర్యలు చేపట్టాం.శేషాచలం అడవుల్లో మాత్రమే ఉండే ఎర్రచందనం చెట్లు పర్యావరణాన్ని కాపాడుతాయి. ఈ చెట్ల నరికివేతలో స్థానికులు పాల్గొనవద్దు. ఆపరేషన్ కగార్‌ను అమలు చేస్తున్న ఈ దేశంలో.. ఎర్ర చందనం స్మగర్ల ఆట కట్టించడం పెద్ద లెక్క కాదు. స్మగ్లింగ్ స్వచ్ఛందంగా ఆపకపోతే.. ఎలాంటి చర్యలకైనా వెనుకాడం. అటవీ చట్టం ప్రకారం.. ఎర్రచందనం స్మగ్లర్ల ఆస్తులు ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. ఒక సారి ఆపరేషన్ మొదలు పెడితే .. వెనుదిరిగే ప్రసక్తే ఉండదు. పర్యావరణాన్ని విధ్వంసం చేస్తే చూస్తూ ఊరుకోం. ఎర్రచందనం నరికివేతలో పాల్గొనే తమిళనాడు కూలీలకు కూడా అవగాహన కల్పిస్తాం. వేంకటేశ్వరస్వామి భక్తులు కూడా ఎర్రచందనాన్ని కాపాడుకునేందుకు ప్రయత్నించాలి" అని పవన్ తెలిపారు.

## కుప్పం దశ మార్చే ప్రాజెక్టులు

-మొదటిపేజీ తరువాయి

యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. శ్రీజా డైరీ రూ.290 కోట్లతో సమీకృత డెయిరీ, పశు వుల మేత ప్లాంటును, ఏస్ ఇంటర్నేషనల్ సంస్థ రూ.525 కోట్లతో గ్రీన్ ఫీల్డ్ డెయిరీ ఉత్పత్తుల కాంప్లెక్స్‌ను, ఎస్వీఎఫ్ సోయా రూ.373 కోట్లతో వంట నూనెల తయారీ యూనిట్‌ను స్థాపించనున్నాయి. వీటితో పాటు మదర్ డైరీ రూ.260 కోట్లతో పండ్ల రసాల యూనిట్‌ను, ఇ-రాయిస్ ఈవీ రూ.200 కోట్లతో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కేంద్రాన్ని, అలీప్ సంస్థ రూ.27 కోట్లతో మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేక పార్కును అభివృద్ధి చేయనుంది.

### కుప్పం దశ మార్చే ప్రణాళిక

ఈ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపారు. సింగిల్ విండో విధానం ద్వారా పరిశ్రమలకు త్వరితగతిన అనుమతులు ఇస్తున్నామని, భవిష్యత్తులో స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఏరో స్పేస్ సిటీలను ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు కూడలిగా ఉన్న కుప్పం భౌగోళిక ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకొని మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు.

### రైతులకు, మహిళలకు పెద్దపీట

ఈ పరిశ్రమల రాకతో కేవలం యువతకు ఉద్యోగాలే కాకుండా, స్థానిక రైతులు, మహిళలకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరనుంది. శ్రీజా డెయిరీ రోజుకు నాలుగు లక్షల లీటర్ల పాలను, మదర్ డైరీ పండ్లను, ఎస్వీఎఫ్ సోయా స్థానిక పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తాయని, దీనివల్ల పాడి, వ్యవసాయ రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని సీఎం తెలిపారు. ప్రత్యేకంగా మహిళల కోసం అలీప్ సంస్థ నిర్మిస్తున్న 'మహిళా శక్తి భవన్' ద్వారా 4,000 మందికి ఉపాధి, శిక్షణ లభిస్తాయని చెప్పారు. ఈ ఏడాదిలో డ్వాక్రా, మెప్మా సంఘాల నుంచి లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. "వన్ ఫ్యామ్లీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్, వన్ ఫ్యామ్లీ-వన్ ఏఐ నిపుణుడు అనే పాలసీలతో చరిత్రను తిరగరాస్తాం" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

### త్వరలో మరో 8 కంపెనీలు

ఈ ఏడు కంపెనీలే కాకుండా త్వరలోనే రూ.6,339 కోట్ల పెట్టుబడితో మరో 8 సంస్థలు కుప్పానికి రానున్నాయని, వాటి ద్వారా అదనంగా 43 వేల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని చంద్రబాబు శుభవార్త చెప్పారు. దీంతో బ్యాటరీ టెక్నాలజీ, మెడికల్ డివైసెస్, ఫుడ్ లాజిస్టిక్స్ వంటి రంగాల్లో కుప్పం కీలక కేంద్రంగా మారనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కరవును దూరం చేసేందుకు 700 కిలోమీటర్ల దూరం నుంచి హంద్రీ-నీవా జలాలను కుప్పానికి తీసుకొచ్చామని, దీంతో తాగు, సాగు, పారిశ్రామిక అవసరాలకు నీటి కొరత ఉండదని హామీ ఇచ్చారు. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ, సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఆయన పునరుద్ఘాటించారు.

## వైసీపీ గూటికే విజయిసాయి?

-మొదటిపేజీ తరువాయి

చేయడం మాత్రం సంచలనంగా మారింది. దీని వెనుక విజయసాయిరెడ్డి ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.కచ్చితంగా కేసులకు భయపడి విజయసాయిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారని సాక్షాత్ జగన్మోహన్ రెడ్డి చెప్పుకొచ్చారు. వైసీపీ శ్రేణులు సైతం ఇదే విషయాన్ని చెప్పుకుంటూ వస్తున్నాయి. ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి అసలు సూత్రధారుడు అన్న విజయసాయిరెడ్డి.. అవసరమైతే ప్రత్యేక దర్యాప్తు బృందానికి అన్ని వివరాలు సమర్పిస్తానని చెప్పుకొచ్చారు. మొత్తం విజయసాయిరెడ్డి ఇచ్చిన వివరాలతోనే ఇప్పటి వరకు అరెస్టులు జరుగుతున్నాయని అంతా భావించారు. అయితే ఇప్పుడు ఆయన అల్లుళ్లు ఇద్దరు పిటిషన్లు దాఖలు చేయడంతో.. విజయసాయిరెడ్డి అడ్డం తిరిగారు అన్న టాక్ వినిపిస్తోందివిజయసాయిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో తిరిగి చేరతారని ప్రచారం సాగింది. ఆయనకు ఇప్పుడు ఆప్షన్ లేదు. జగన్మోహన్ రెడ్డికి గత్యంతరం లేదు. జగన్ పక్కన విజయసాయిరెడ్డి ఉండడంతో చాలా రకాల పనులు ఇట్టే జరిగిపోయేవి. ఢిల్లీ స్థాయిలో చాలా పనులను చక్కదిద్దే వారు విజయసాయిరెడ్డి. కానీ జగన్మోహన్ రెడ్డికి ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. పేరు మోసిన బిగ్ హాండ్స్ కలిసి రావడం లేదు. ఇటువంటి తరుణంలో విజయసాయిరెడ్డి తో రాజీ చేసుకుంటే మంచిదన్న అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఏ కేసులకు భయపడి వైసీపీ నుంచి బయటకు వచ్చారో.. అది నెరవేరడం లేదు. అందుకే విజయసాయిరెడ్డి నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

## నిమ్మకాయలకు మళ్లీ ఆశలు

**రాజమండ్రి :** టీడీపీలో సీనియర్ నేత నిమ్మకాయల చినరాజప్ప తిరిగి యాక్టివ్ అయ్యే అవకాశాలు కనిపిస్తుంది. ఆయనకు మంత్రి వర్గ విస్తరణలో అవకాశం లభిస్తుందన్న అంచనాల్లో నిమ్మకాయల అనుచరులున్నారు. దశాబ్దకాలం నుంచి టీడీపీనే నమ్ముకుని ఉన్న నిమ్మకాయల చినరాజప్ప 2014 ఎన్నికల్లో పెద్దాపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి చంద్రబాబు మంత్రివర్గంలో చేరారు. అప్పట్లో హోంమంత్రి బాధ్యతను చేపట్టారు. అంతేకాదు ఉప ముఖ్యమంత్రి పదవి కూడా లభించింది. చంద్రబాబుకు, లోకేశ్ కు అత్యంత సన్నిహితుడైన, నమ్మకమైన నేతగా ఆయన పేరు తెచ్చుకున్నారు. పెద్దాపురం నియోజకవర్గం నుంచి హ్యాట్రిక్ విజయం సాధించిన ఆయనకు ఈసారి మంత్రిపదవి దక్కలేదు కేవలం సామాజిక వర్గాల సమతూకంలో భాగంగానే నిమ్మకాయల చినరాజప్పకు మంత్రిపదవి దక్కలేదు. అయితే వచ్చే ఏడాదిలో మంత్రి వర్గ విస్తరణ జరగనుందన్న సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. ఈసారి ఖచ్చితంగా నిమ్మకాయల చినరాజప్పకు మంత్రి పదవి దక్కుతుందన్న ఆశలో ఉన్నారు. ప్రస్తుతం ఉన్న కాపు సామాజికవర్గం మంత్రుల్లో నుంచి తప్పించిన వారి స్థానంలో రాజప్పకు అవకాశం దక్కుతుందని అంటున్నారు. తూర్పు గోదావరి జిల్లా కావడం ఒకింత మంత్రిపదవికి ఇబ్బందికరంగా మారుతుందంటున్న వ్యాఖ్యలు కూడా వినిపిస్తున్నాయి. జనసేనకు చెందిన ఇద్దరు మంత్రులు ఉండటంతో మరో కాపు సామాజిక వర్గానికి చెందిన వారికి ఎలా అప్పగిస్తారన్న ప్రశ్న కూడా కలుగుతుంది. కానీ పెద్దాపురం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నిమ్మకాయల చినరాజప్ప మాత్రం ఆశలు వదులుకోకుండా తన వంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. తూర్పు గోదావరి జిల్లాలో తానే పార్టీలో సీనియర్ కావడంతో పాటు పార్టీని నమ్ముకుని ఉండటం కూడా తనకు కలసి వస్తుందని నమ్ముతున్నారు. కానీ సామాజికవర్గం కోణంలో చూస్తే మాత్రం కూటమి ప్రభుత్వంలో ఆయనకు మంత్రి పదవి దక్కే అవకాశాలు చాలా తక్కువేనని అంటున్నారు. ఈ టర్మ్ లో మంత్రి పదవి రాకపోతే వచ్చే ఎన్నికలకు తాను శాసనసభకు పోటీ చేయకుండా పార్టీ నామినేటెడ్ పదవి అంటే రాజ్యసభకు వెళ్లాలన్న యోచనలో కూడానిమ్మకాయల చినరాజప్ప ఉన్నట్లు తెలిసింది. మొత్తం మీద ఒక ప్రయత్నం చేస్తే పోయేదేముంది అన్న రీతిలో ఆయన తన వంతుగా ప్రయత్నాలు చేస్తున్నారట.



# నక్సల్స్ మూమెంట్ అంతరించే దశకు వచ్చింది

**ఢిల్లీ :** వందేమాతరాన్ని యువత స్ఫూర్తిగా తీసుకొని భారతదేశ అభివృద్ధి కోసం పని చేయాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సూచించారు. ఇండియా ఎదుగుదలను చూసి పక్క దేశాలు అసూయ పడుతున్న తరుణంలో, భారతదేశ యువత మరింత మెరుగ్గా పని చేసి మన సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాను సరి చూసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిది మాత్రమే కాదని.. ఆయా రాజకీయ పార్టీలది కూడా అని సూచించారు. ఓటర్ల జాబితాలో కూడికలు, తీసివేతలు సహజమేనని.. వాటిని రాజకీయ పార్టీలు పరిశీలించుకోవాలని పేర్కొన్నారు వెంకయ్య నాయుడు. శనివారం బీజేపీ సీనియర్ నాయకుడు ఎల్కే అద్వానీ జన్మదినం సందర్భంగా పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు చెబుతున్నారు ఈక్రమంలో ఢిల్లీలోని ఎల్కే అద్వానీ నివాసానికి వెంకయ్య నాయుడు వెళ్లి కలిశారు. ఈ నేపథ్యంలో ఎల్కే అద్వానీకి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియాతో వెంకయ్య నాయుడు మాట్లాడారు. భారత రాజకీయాల్లో మహోన్నత వ్యక్తి, ఉక్కు మనిషి శ్రీ లాల్ కృష్ణ అద్వానీ పుట్టినరోజు ఈరోజు అని తెలిపారు. ఎల్కే అద్వానీకి జన్మదిన శుభాకాంక్షలు చెప్పడానికి తాను ఢిల్లీ వచ్చానని పేర్కొన్నారు వెంకయ్య నాయుడు. అద్వానీకి ఉన్న దేశభక్తి, క్రమశిక్షణ, అంకితభావం యువతకు ఆదర్శప్రాయ మని కీర్తించారు. దేవుడు ఆయనకు పరిపూర్ణ ఆరోగ్యాన్ని



ప్రసాదించాలని ప్రార్థించారు. ఎల్కే అద్వానీ ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. నక్సల్స్ మూమెంట్ దాదాపు అంతరించి పోయే దశకు వచ్చిందని.. ఇది మంచిదేనని చెప్పుకొచ్చారు. నక్సల్స్‌పై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. నక్సల్స్ మూమెంట్ వీక్ అయిపోయిందని విమర్శించారు. నక్సల్స్‌లో ఎవరికీ వాళ్లు తమ సిద్ధాంతాలు చెబుతారని అన్నారు. కమ్యూనిస్టుల మధ్యే ఎన్నో విబేధాలు ఉన్నాయని ఆరోపించారు వెంకయ్య నాయుడు. మొదట్లో నక్సల్‌కు ప్రజల మద్దతు ఉండేదని తెలిపారు. అయితే, బుల్లెట్ కంటే బ్యాలెట్ పవర్ ఫుల్ అని ఉద్ఘాటించారు. సోషల్ మీడియాని నియంత్రించాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. ఎల్కే అద్వానీ క్రౌడ్ పుల్లర్‌గా ఉండే వారని అభివర్ణించారు. 2014లో నరేంద్రమోదీ శకం మొదలు పెట్టాల్సి వచ్చిందని గుర్తుచేశారు. అప్పటికే గుజరాత్ మోడల్‌పై దేశవ్యాప్తంగా చర్చ జరిగిందని తెలిపారు. గుజరాత్‌లో ఆ సమయంలో నరేంద్ర మోదీ సక్సెస్ ఫుల్ చీఫ్ మినిస్టర్‌గా ఉన్నారని నొక్కిచెప్పారు. ప్రపంచంలో మల్టీనేషనల్ కంపెనీలను భారతీ యులు కొనసాగిస్తున్నారని వివరించారు. అమెరికాలో పరిస్థితి దాదాపుగా మారిందని అన్నారు. ఆయా ఎన్నికల్లో భారతీయ సంతతి వాళ్లు గెలుస్తున్నారని తెలిపారు. ఇండియా ఇతర దేశాలతో పోలిస్తే చాలా తెలివైనదని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.

## బీహార్‌లో పోల్ స్లిప్స్ రోడ్డుపై పారవేత..

# ఎన్నికల అధికారి సస్పెండ్

**పాట్నా:** పెద్ద సంఖ్యలో పోల్ స్లిప్స్‌ను రోడ్డుపై పడేశారు. దీంతో ప్రతిపక్ష పార్టీలు పలు అనుమానాలు వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం (ఈసీ) స్పందించింది. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దీంతో ఒక అధికారిని సస్పెండ్ చేశారు. బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. నవంబర్ 6న ఆ రాష్ట్రంలో తొలి విడత అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. సరైరంజన్ అసెంబ్లీ నియోజకవర్గంలోని కేఎస్ఆర్ కాలేజీ సమీపంలోని రోడ్డు వద్ద పెద్ద సంఖ్యలో వీవీపీఏటీ స్లిప్పులు పడేశారు. కాగా, ఈ వీడియో క్లిప్‌ను ఆర్జేడీ షేర్ చేసింది. ఈ స్లిప్పులను ఎవరు, ఎప్పుడు, ఎవరి ఆదేశాల మేరకు పడేశారు? అని ప్రశ్నించింది. ప్రజాస్వామ్య దోపిడీదారులు ఈ చర్యకు పాల్పడినట్లు ఆరోపించింది. దీనిపై సమాధానం చెప్పాలని ఈసీని నిలదీసింది. అలాగే ఈవీఎంలు ఉంచే స్ట్రాంగ్ రూమ్‌లకు భద్రతను పెంచాలని ఆర్జేడీ ఎంపీ మనోజ్ కె ఝా కోరారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు ఆయన లేఖ రాశారు. మరోవైపు ఈ సంఘటనపై ఈసీ స్పందించింది. పోలింగ్‌కు ముందు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను (ఈవీఎం) పరీక్షించేటప్పుడు మాక్ పోలింగ్ కోసం వినియోగించిన స్లిప్స్ అని తెలిపింది. సమస్తిపూర్ జిల్లా






మేజిస్ట్రేట్ సంఘటనా స్థలాన్ని సందర్శించి విచారణ జరిపినట్లు పేర్కొంది. నిర్లక్ష్యం వహించిన సంబంధిత అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ (ఏఆర్వో)ను సస్పెండ్ చేసినట్లు వివరించింది. ఈ సంఘటనపై కేసు కూడా నమోదైనట్లు ఈసీ వెల్లడించింది.

# నన్నే దోచేశారు..ఇక సామాన్యుల గతేంటి? టీఎంసీ ఎంపీ ఆవేదన

రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలపై పశ్చిమ బెంగాల్ తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) ఎంపి కళ్యాణ్ బెనర్జీ శనివారం ఆందోళన వ్యక్తం చేశారు, తనలాంటి ప్రజా ప్రతినిధులు కూడా ఇలాంటి మోసాలకు బలైపోతే సాధారణ పౌరుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. వారిని ఎవరు రక్షిస్తారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేవీసీ అప్‌డేట్‌తో పేరుతో స్కామర్లు రూ. 57 లక్షలు మాయం చేసిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వెస్ట్ బెంగాల్‌లోని సెరంపోర్ ఎంపి తనకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో ఖాతా ఉందని, దానిని తాను చాలా కాలంగా దాన్ని పట్టించుకోవడం లేదని చెప్పారు. అయితే నకిలీ



అప్‌డేట్ పేరుతో తన ఫోటోను సూపర్ ఇంపోజ్ చేసి, పాన్ ,ఆధార్‌ను తప్పుగా ఉపయోగించి మోసానికి పాల్పడ్డారని తెలిపారు. అయితే ఏదో అంతర్గత లోపం వల్ల జరిగిందని చెప్పిన తన ఖాతాలో రూ. 57 లక్షలు జమ చేసిందని చెప్పారు. అయితే తనలాంటి వ్యక్తుల ఖాతాలే బ్యాంకు మోసాల బారిన పడితే, ఇక, సామాన్యులెలా ఎదుర్కొంటారు? ఆర్థిక మంత్రిత్వ శాఖ సైబర్ మోసాల నిరోధక విభాగాన్ని ఎందుకు ఏర్పాటు చేయడం లేదని కళ్యాణ్ బెనర్జీ ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో ఎస్‌బీఐ కోల్‌కతా పోలీసుల సైబర్ క్రైమ్ విభాగానికి ఫిర్యాదు చేసింది. ఈ కేసును పూర్తిగా దర్యాప్తు చేయాలని కోల్‌కతా పోలీసు సీనియర్ అధికారులను ఆదేశించారు. కేసు దర్యాప్తులో ఉంది.

## మహారాష్ట్రలో భారీ కుంభకోణం

మహారాష్ట్రలో రాష్ట్ర మంత్రి ప్రతాప్ సర్‌నాయక్ రూ. 200 కోట్ల విలువైన భూమిని రూ. 3 కోట్లకే దక్కించుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ కుమారుడు పార్థ్ పవార్ భూకుంభకోణం కేసు ఇప్పటికే రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతుండగా, తాజాగా రాష్ట్ర మంత్రిపై వచ్చిన ఆరోపణలు సంచలనంగా మారాయి. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు విజయ్ వడెట్టివార్ విలేకరులతో మాట్లాడుతూ, ప్రతాప్ సర్‌నాయక్ మీరా భయాందర్‌లో దాదాపు రూ. 200 కోట్ల విలువైన నాలుగు ఎకరాల భూమిని రూ. 3 కోట్లకే కొనుగోలు చేశారని ఆరోపించారు. ఆ స్థలలోనే ఆయన ఓ విద్యా సంస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఆరోపణలపై మహారాష్ట్ర రెవెన్యూమంత్రి చంద్రశేఖర్ బవాంకులే స్పందించారు. ఈ విషయం గురించి తాను కూడా విన్నానని, కానీ దీనిపై ఎవరి దగ్గరి నుంచి ఫిర్యాదులు అందలేదని తెలిపారు. ప్రతిపక్షాలు తమకు ఫిర్యాదు చేయడం మానేసి, మీడియా ముందుకు వచ్చి ఆరోపణలు చేసేందుకే సమయం కేటాయిస్తున్నాయని విమర్శించారు. ఈ భూమికి సంబంధించి ఏదైనా ఫిర్యాదు అందితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, రూ. 18,000 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని అజిత్ పవార్ కుమారుడు పార్థ్ పవార్‌కు చెందిన సంస్థకు రూ. 300 కోట్లకే విక్రయించినట్లు కాంగ్రెస్ ఆరోపించింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై దర్యాప్తునకు ఒక బృందాన్ని ఏర్పాటు చేసింది. దోషులుగా తేలిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో మంత్రిపై కూడా ఆరోపణలు రావడం గమనార్హం.

## ట్రంప్ రాడా?.. అయితే మోదీ కచ్చితంగా వెళ్తారు

దక్షిణాఫ్రికాలో జరగబోయే టీ20 సదస్సును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బహిష్కరించారు. తాను మాత్రమే కాదు.. అమెరికా తరఫున ప్రతినిధులెవరూ ఆ సదస్సుకు హాజరు కాబోరని స్పష్టం చేశారాయన. ఈ నేపథ్యంలో భారత ప్రధాని మోదీని కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా చేసుకుని వ్యంగ్యాస్త్రాలు సంధించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాను నవంబర్ 22-23 తేదీల్లో సౌతాఫ్రికాలో జరగబోయే జీ20 సదస్సును బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. కాబట్టి తనను తాను విశ్వగురుగా ప్రకటించుకున్న వ్యక్తి కచ్చితంగా ఆ సదస్సుకు వెళ్లి తీరతారు అంటూ మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ శనివారం ఓ ట్వీట్ చేశారు. ఇక.. 2014లో మోదీ ప్రధానిగా తొలిసారి ఎన్నికైనప్పటి నుంచి ఇప్పటిదాకా జీ20 సదస్సులన్నింటికీ హాజరవుతూ వస్తున్నారు మోదీ. బ్రిస్బేన్, అంటాల్యా, హాంగ్‌జౌ, హాంబర్గ్, బ్యూనస్ ఎయిర్స్, ఓసాకా, రియాద్ (కరోనా కారణంగా వర్చువల్), రోమ్, బాలి, న్యూఢిల్లీల్లో జరిగిన జీ20 సదస్సుల్లో పాల్గొన్నారు. అయితే.. ట్రంప్ నేపథ్యంతో మోదీని ఇలా జైరాం టార్గెట్ చేయడం తొలి సారేం కాదు. భారత్‌పై ట్రంప్ సుంకాల మోత మోగించాక.. ఈ ఇరు దేశాధినేతలు ఎదురుపడింది లేదు. మొన్నీ మధ్యే కౌలాలంపూర్(మలేషియా)లో జరిగిన ఏషియన్ సదస్సు మోదీ గైర్హాజరు కావడాన్ని తీవ్రంగా తప్పుబట్టారాయన. రష్యా చమురు వాణిజ్యంపై ట్రంప్ అభ్యంతరాలు, అమెరికాతో వాణిజ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ.. ట్రంప్‌కు ఎదురు పడడం ఇష్టం లేకనే మోదీ హాజరు కాలేదంటూ కాంగ్రెస్ సీనియర్ నేత ఎద్దేవా చేశారు. అయితే.. అక్టోబర్ 26-28 తేదీల నడుమ కౌలాలంపూర్ వేదికగా ఏషియన్ సదస్సు జరిగింది. దీపావళి పండుగ నేపథ్యంతో ఈ సదస్సుకు మోదీ హాజరు కాలేకపోయారు. వర్చువల్‌గా హాజరై ప్రసంగించారు. ఈ సదస్సుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రత్యక్షంగా హాజరయ్యారు. అయితే.. ఏషియన్ సదస్సుకు అనుబంధంగా జరిగిన ఈస్ట్ ఏషియా సదస్సుకు మాత్రం భారత్ తరఫున విదేశాంగ మంత్రి జైశంకర్ హాజరై ప్రసంగించారు. అంతకు ముందు.. అక్టోబర్ 13వ తేదీన ఈజిప్ట్ నగరం శర్మ ఎల్ షేక్‌లో జరిగిన గాజా శాంతి సదస్సుకు కూడా మోదీ గైర్హాజర య్యారు. చివరి నిమిషంలో ఆహ్వానం అందినందువల్ల రాలేకపోతున్నాంటూ వివరణ ఇచ్చారు. అంతేకాదు.. తన తరఫున ప్రత్యేక ప్రతినిధిగా విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తివర్దన్ సింగ్‌తో సందేశాన్ని పంపించారు. ఈ సదస్సు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా అల్-సిసీ ఆధ్వర్యంలో జరిగిందన్నది తెలిసే ఉంటుంది. ఇదే వేదికగా ట్రంప్‌పై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రశంసలు గుప్పిస్తూ.. భారత్-పాక్ యుద్ధాన్ని ఆపారంటూ ప్రకటించారు కూడా.

ట్రంప్ ఆరోపణలపై సౌతాఫ్రికా స్పందన

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దక్షిణాఫ్రికాపై చాలాకాలంగానే సంచలన ఆరోపణలు చేస్తున్నారు. రెండోసారి అధ్యక్షుడైన కొన్నిరోజులకు.. ఆ దేశ అధ్యక్షుడు సిరిల్ రామఫోసాను వైట్‌హౌజ్‌కు రప్పించుకుని మరీ శ్వేత జాతీయుల్ని ఊచకోత కోస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ఇప్పుడేమో.. ఆ దేశంలో ఉన్న తెల్లజాతీయుల్ని నల్లజాతీయుల్ని హత్యలు చేస్తూ.. వాళ్ల భూములు, పొలాలు లాక్కుంటున్నారని మండిపడ్డారు. ఈ పరిస్థితుల్లో దక్షిణాఫ్రికాలో జీ20 సదస్సు నిర్వహించడం సిగ్గుచేటు అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశారు.

## రోడ్డుపై వెళ్తున్న ట్యాంకర్ నుండి యాసిడ్ పడి ఇద్దరికి గాయాలు




**తాళ్లపూడి, నవంబర్ 8,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం పైడిమెట్టలో గోతులమయమైన రహదారిపై వెళ్తున్న యాసిడ్ ట్యాంకర్ నుంచి కుదుపులకు ట్యాంకర్ లో ఉన్న యాసిడ్ లీకు అయ్యి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరిపై పడటంతో ఇద్దరు గాయాల పాలయ్యారు.వెంటనే స్థానికులు బాధితులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు

## కనకదాసు బోధనలు నేటికీ మార్గదర్శకాలు: ఎస్పీ



**బాపట్ల నవంబర్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** భక్త కనకదాసు జయంతి సందర్భంగా శనివారం ఉదయం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ కనకదాసు చిత్రపటానికి పుష్పమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రసంగించిన ఎస్పీ,కనకదాసు 1509లో కర్ణాటకలోని హవేరీ జిల్లా బాడ గ్రామంలో జన్మించి, సాహిత్యం, సంగీతం, తత్వశాస్త్రాల్లో విశేష గుర్తింపు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. నరసింహ స్తోత్రం, రామధాన్య చరిత్ర, మోహన తరంగిణి వంటి కవిత్వాలను,సమానత్వం, నైతికత, భక్తి సందేశాలు ప్రజల్లోకి తీసుకువెళ్లారని వివరించారు.సమాజంలోని అసమానతలు తొలగించి, సత్యం,ధర్మం కోసం పనిచేసిన మహనీయుడు కనకదాసు బోధనలు నేటికీ ప్రజలకు స్ఫూర్తినిస్తాయని, పోలీసు శాఖ కూడా విధుల్లో ప్రజాసేవ, నైతికత, విలువలతో పనిచేయడానికి ఈ బోధనలు మార్గదర్శకమని ఎస్పీ అన్నారు.కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ పి. విజయ సారథి, బిసిఆర్బి ఇన్స్పెక్టర్ ఆర్. అహ్మద్ జానీ, అడ్మిన్ ఆర్ఐ షేక్ మౌలుద్దీన్‌తో పాటు పలువురు పోలీసులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జితేంద్ర గౌడ్




**గుంతకల్లు నవంబర్ 8 (ప్రజా జ్యోతి):**గుంతకల్లు మండలంలోని పాతకొత్తచెరు వు గ్రామంలోని బుచ్చప్ప కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు వారి ఇంటి కుమారుడు "చి., పురుషోత్తం " వివాహలి మహోత్సవ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, గుంతకల్లు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్" శనివారం పాతకొత్త చెరువు గ్రామంలోని వరుని స్వగృహం నందు హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ తెలుగు మహిళా కార్యదర్శి బండి లక్ష్మీదేవి,జయమ్మ, బసినేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ దూదేకుల మహమ్మద్ ఆలీ,గుంతకల్లు నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షుడు, బసినేపల్లి మల్లిఖార్జున, మరియు నియోజకవర్గ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మేం ల్యాప్ టాప్స్ ఇస్తే.. వారు గన్స్ ఇస్తున్నారు

**సీతామర్హి:** "మేం ల్యాప్ టాప్స్ ఇస్తే.. వారు గన్స్ ఇస్తున్నారు.. బిహార్‌కు తుపాకుల ప్రభుత్వం అక్కర్లేదు" అంటూ ఆర్జేడీపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బిహార్‌లోని సీతామర్హిలో శనివారం.. ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ.. బీహార్‌కు స్టార్టప్‌లు అవసరం.. 'హ్యాండ్స్ అప్' గ్యాంగ్ కాదంటూ విమర్శలు గుప్పించారు. ఆర్జేడీ, ఇతర ప్రతిపక్ష పార్టీల టార్గెట్‌గా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ప్రధాని మోదీ.. రాష్ట్ర యువతను గూండాలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆరోపించారు. ఎన్డీఏ యువతకు కంప్యూటర్లు, క్రీడా సామగ్రి అందిస్తుండగా.. ఆర్జేడీ మాత్రం తుపాకులు ఇవ్వాలనుకుంటోందంటూ మండిపడ్డారు. ఇవాళ్టి నాయకులు తమ పిల్లలను ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెలేలు చేయాలనుకుంటున్నారు. కానీ మీ పిల్లలను మాత్రం గూండాలుగా తయారు చేయాలనుకుంటున్నారు. బీహార్ దీన్ని ఎప్పటికీ అంగీకరించదు. జంగిల్ రాజ్ అంటే 'తుపాకులు, క్రూరత్వం, అవినీతి, శత్రుత్వం'గా మోదీ అభివర్ణించారు. బిహార్‌లో నవంబర్ 11న రెండవ దశ ఎన్నికల నేపథ్యంలో ప్రధాని మోదీ విమర్శల దాడి మరింత పెంచారు.

## డిసెంబర్ 1 పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

**న్యూఢిల్లీ :** భారత పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి డిసెంబర్ 19వ తేదీ వరకు జరగనున్నాయి. మొత్తం 19 రోజులు సమావేశాలు కొనసాగుతాయి. ఈ తేదీలను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజూ శనివారం అధికారికంగా ప్రకటించారు. ప్రభుత్వ సిఫారసు మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సమావేశాలకు ఆమోదం తెలిపారని కేంద్రమంత్రి తెలిపారు. దీనికి సంబంధించి రిజిజూ తన ఖాతాలో వెల్లడించారు.

# ప్రైవేటీకరణ రద్దు చేయాలి

పిఠాపురంలో కోటి సంతకాల ఉద్యమం

**పిఠాపురం నవంబర్ 8 ప్రజా జ్యోతి రిపోర్టర్ బివిస్వి ప్రసాద్** కూటమి ప్రభుత్వం తీసుకున్న 17 వైద్య కళాశాలను ప్రైవేటీకరణ చేసే జీవోను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ వైయస్సార్సీపి పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా, పిఠాపురం పట్టణంలో వరుసగా ఆరో రోజుకు సంతకాల సేకరణ కొనసాగుతోంది.స్థానిక ఇందిరా నగర్ లోని రచ్చబండ వద్ద, 7వ వార్డు కౌన్సిలర్ శ్రీ బోను నాని బాబు (దేవ) గారి సహకారంతో, 9వ వార్డు కౌన్సిలర్ శ్రీ పెద్దపాటి నాగేశ్వరరావు గారి సమన్వయంతో, పిఠాపురం పట్టణ వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు శ్రీ రావుల మాధవరావు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు శ్రీ గండేపల్లి రామారావు (బాబి) గారి అధ్యక్షతన సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ఒంటెద్దు పోకడ, ప్రజలకు వ్యతిరేకంగా ఉన్న ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ అంటే పేదలకు వైద్య సేవలు మరింత దూరమవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్సీపి కుటుంబ సభ్యులు



ముఖ్యంగా సంతకాల రూపంలో ఆశీర్వదిస్తున్న పిఠాపురం ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైయస్సార్సీపి పిఠాపురం నియోజకవర్గ పార్టీ కార్యాలయం నుంచి, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా జరిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# కార్తీక మాసం మూడో శనివారం పురస్కరించుకొని 3 శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు

**గుంతకల్లు నవంబర్ 8 (ప్రజా జ్యోతి):**శ్రీశ్రీ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో కార్తీక మాసం పురస్కరించు కొని 3వ శనివారం భక్తి శ్రద్ధలతో భక్తాదులు శ్రీ లక్ష్మీ నారాయణస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గుంతకల్లు వాస్తవ్యులు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం నందు మనస్వి అనే అమ్మాయికి నామకరణం చేయించుకు న్నారు. అనంతరం సంగీత స్వరాంజలికల్చరల్ అసోసియే షన్ అధ్యక్షులు (రిటైడ్ తాసిల్దార్) వెంకటాచలపతి దైవత్వం కలిగించే భక్తి గీతాలు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం నందు నిర్వహించా రు.ఈ భక్తి గీతాలు కార్యక్రమం లో ఎం.ఆదిశేషు,ఎం. శేషా చార్యులు,జి ఎం వి వెంకటాచలపతి, అనంతలక్ష్మి, కుమారి విజయలక్ష్మి,కె ఎఫ్ ఫణి,పివి రమణ,కె బాబా ఫక్రుద్దీన్ ఈ సంగీత కార్యక్ర మంలో పాల్గొన్నారు. రిటైర్డ్ తాసిల్దార్ వెంకటా చలపతి మాట్లాడుతూ క్రి! శే,!తలారి పరుశురాముడు మన రాయలసీమలో ఎక్కడలేని విధంగా శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నిర్మించారు .గర్భాలయంలో లక్ష్మీనారాయణ విగ్రహాలు మనసును ఆకట్టుకునే విధంగా చాలా అద్భుతంగా ఉన్నాయి,ఒక్కసారి దేవస్థానం కి వచ్చిన భక్తులు మరీ మరీ రావాలనిపించేలాగా దేవాల యం లోపల విగ్రహమూర్తులు ఉన్నాయి,ఈ దేవాలయం నిర్మాణంలోనే అన్నదానం కార్యక్రమం చేయడం చాలా పెద్ద విశేసం.శ్రీ లక్ష్మీనారాయణ స్వామి నిత్య అన్న



ప్రసాద వితరణ వందలాది మంది భక్తులు శ్రీలక్ష్మీనారాయణ స్వామి నిత్య అన్నదాన ఆశ్రమంలో అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ప్రతి శనివారం పల్లకి సేవ నిర్వహిస్తారు.శ్రీ లక్ష్మీ నారాయణ సహిత స్వామివార్లను పల్లకిలో ఆశి నులను చేసిచ ఆలయం ప్రాంగణం చుట్టూ గోవిందా నామాలతో భక్తాదులు భక్తితో స్మరిస్తూ పల్లకి ఉత్సవం సేవలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నా ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ, ధర్మకర్త తలారి తేజ ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది భక్తదులు తదితరులు పాల్గొన్నారు.

# కీ.శే పప్పూరి రామాచార్యులు 129వ జయంతి.

పప్పూరి రామాచార్యులు రాయలసీమ గుండె చప్పుడు,
రాయలసీమ ఉద్యమ యువ నాయకులు సీమ కృష్ణ రాథోడ్

**కర్నూలు నవంబర్ 08 (ప్రజాజ్యోతి న్యూస్) జిల్లా ప్రతినిధి** కర్నూలు:-రాయలసీమ విశ్వవిద్యాలయంలో శనివారం కీ.శే పప్పూరి రామచార్యులు 129 వ(జననం 1896 నవంబరు 8) జయంతిని పిజి విద్యార్థులు సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా రాయలసీమ ఉద్యమ యువ నాయకులు, రాయలసీమ విద్యార్థి సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు సీమ కృష్ణ రాథోడ్ మాట్లాడుతూ కీ.శే పప్పూరి రామచార్యులు 1937 నవంబరు 16 న జరిగిన శ్రీబాగ్ ఒప్పందం సృష్టికర్త అని ,పినాకిని పత్రిక వ్యవస్థాపకుల్లో ఒకరని,తను స్వంతంగా 1926 ఆగష్టు 18 న "శ్రీ సాధన"పత్రిక వ్యవస్థాపించి, స్వాతంత్ర సమరయోధుడని 1932 లో సహాయ నిరాకరణోద్యమంలో, 1942 సంవత్సరంలో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుపాలు అయారని అన్నారు.అదే విధంగా తొలి గ్రంథాలయ అధ్యక్షుడని అన్నారు. రాయలసీమకు నీళ్లు నిధులు నియామకాలు కావాలని పోరాటం చేసిన యోధుడని,1926 ఆగస్టు 18న శ్రీ సాధన పత్రిక నెలకొల్పి దత్తత మండలాలుగా పిలవబడుతున్న



ప్రాంతాన్ని నంద్యాలలో జరిగిన మొదటి దత్త మండలాల సభలో 1929 మార్చి 16 న తన పత్రిక శ్రీసాధనకు ట్యాగ్లైన్ గా వాయిస్ ఆఫ్ ది రాయలసీమగా నామకరణం చేసి ప్రచారం చేసినారన్నారు.ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ చదువుతూ వదరబోతు కరపత్రాలు రాసి విద్యార్థులను మరియు స్వాతంత్ర ఉద్యమం పై మరియు రాయలసీమ అంశాలపై చైతన్యపరిచే వారిని అన్నారు. పప్పు రామాచారి ఆశయాల కొనసాగిస్తామని రాయలసీమకు నీళ్లు నిధులు నియామకాలపై పోరాడుతామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో గణేష్, భూషణ్ మరియు రాయలసీమ విశ్వవిద్యాలయం విద్యార్థులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి పై తీవ్ర ధ్వజమెత్తిన మాదిగ దళ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్

**అన్నమయ్య జిల్లా నవంబర్ 08 ప్రజా జ్యోతి** సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడికి ప్రయత్నించిన న్యాయవాది కిషోర్ రాకేష్ పై ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. దేశంలోని ఎంతోమంది మేధావులు, న్యాయమూర్తులు, దళిత సంఘాలు,దళిత ప్రజలు ఈ దాడిని ఖండించిన కూడా ఈ కేసును సుమోటోగా తీసుకొని నిందితుడు పైన ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. ఈ దాడి తప్పు అని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గాని, కేంద్ర మంత్రులు గాని, మరియు ఆయా రాష్ట్రాల్లో ఉన్నటువంటి ముఖ్యమంత్రులు మంత్రులు ఈ దాడి తప్పని ఇలా దాడికి పాల్పడిన వ్యక్తిని వెంటనే శిక్షించాలని ఖండించినా కూడా నిందితుడు పైన చర్యలు తీసుకోలేదు అదేవిధంగా జాతీయ మానవ హక్కుల కమిషన్ కూడా ఎందుకు మౌనంగా ఉన్నది. జస్టిస్ గవాయి ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిఅనా లేదా దేశంలో దళితులకు ఇలాంటి అన్యాయం జరగాలనా! జస్టిస్ ప్రధాని న్యాయమూర్తిపైన ఇలా దాడి జరిగితే మానవ సమాజంలో నివసించే ప్రజల పైన ఎలాంటి రక్షణ ఉంటుందో అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.కాబట్టి దీనిపైన మాదిగ దళ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ తీవ్రంగా ఖండిస్తున్నారు. అదేవిధంగా ఒకటి రెండు రోజుల్లో నిదితునిపైన చర్యలు తీసుకోకపోతే చలో ఢిల్లీ కార్యక్రమం ప్రకటించి తెలుగు రాష్ట్రాల మాదిగ ప్రజలను ఏకం చేసి ఢిల్లీలో ధర్నా కార్యక్రమం చేపట్టాల్సింది వస్తుంది.



## కోడి పందెం రాయుళ్ల అరెస్ట్

**తాళ్లపూడి, నవంబర్ 8, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామ శివారులో కోడి పందాలు ఆడుతున్నారనే రాబడిన సమాచారం పై కొవ్వూరు రూరల్ సీఐ విజయబాబు ఆదేశాల పై తాళ్లపూడి ఎస్ఐ రామకృష్ణ మరియు సిబ్బందితో దాడి చేసి రూ 10620 నగదును ఒక కోడి మరియు పందానికి ఉపయోగించే రెండు కోడి కత్తులు స్వాధీన పరుచుకుని 5గురి వ్యక్తులుపై కేసు నమోదు చేసామన్నారు. మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు



## టిఎల్ సత్యనారాయణ 91 వ జయంతి వేడుకలు



**కర్నూలు నవంబర్ 08 (ప్రజాజ్యోతి న్యూస్) జిల్లా ప్రతినిధి** కీర్తిశేషులు టీఎల్ సత్యనారాయణ 91 జయంతి వేడుకలు ఘనంగా జరపడం జరిగిందని టి యల్ సత్యనారాయణ కుమారుడు తుల సుధాకర్ తెలిపారు. కర్నూలు మండలం పశువుల గ్రామ పరిధి లోని అందుల పాఠశాలలో ఆవోపా చిరస్మరణీయ సేవా పథకం ద్వారా కీర్తిశేషులు టిఎల్ సత్యనారాయణ 91వ జయంతి వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు టిఎల్ సత్యనారాయణ కుమారుడు తుల సుధాకర్ మాట్లాడుతూ మా తండ్రిగారి ఆశయ సాధన కొరకు నిరంతరం శ్రమిస్తూ ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నామని, తెలిపారు.

## దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ సేవలకు అవార్డు ప్రదానం

**తాళ్లపూడి,నవంబర్ 8, ప్రజాజ్యోతి న్యూస్** సామాజిక సేవా రంగంలో అసాధారణ కృషి చేసి, నిరుపేదల అభ్యుదయానికి అంకితమె సేవలందిస్తున్న"దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ "వ్యవస్థాపకులు మరియు ఛైర్మన్ ప్రత్తిపాటి నాగరాజు ని వైజాగ్ లోని ఆంధ్రప్రదేశ్ నాన్ గవర్నమెంట్ ఆర్గనైజషన్ వెల్ఫేర్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవము సందర్బంగా అవార్డు తో సత్కరించడం జరిగింది మానవతా విలువలతో కూడిన సేవా కార్యక్రమాలు, దివ్యాంగులకు కుత్రిమ అవయవాలు, పేదలకు అన్నదాన కార్యక్రమాలు, విపత్తు సమయాల్లో అందించే సహాయం,పేదల విద్య, ఆరోగ్య పరిరక్షణలో నిరంతర కృషినాగరాజు సేవా పంథాకు గుర్తింపుగా ఈ అవార్డు ప్రదానం చేయడం జరిగింది. సందర్భంగా నాగరాజుమాట్లాడుతూ ఈ పురస్కారం నా వ్యక్తిగత గౌరవం కాదు,దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ తరపున ప్రతి సభ్యుని సేవా స్పూర్తికి లభించిన గుర్తింపు ఇది సమాజ సేవా యజ్ఞం ఇంకా విస్తరించాలని సంకల్పిస్తున్నా ను" అని తెలిపారు. దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ కు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములుతెలియజేస్తున్నాము దివ్యాంగులు తమ సంస్థ ను సంప్రదించి నట్లయితే9391089381 వారికి ఉచితముగా కృత్రిమ అవయవాలు అందిస్తామని తెలియజేసారు





## భక్త కనకదాస ఆశయాలను కొనసాగిద్దాం

౨ పాణ్యం ఎమ్మెల్యే గౌరు. చరిత రెడ్డి



**కర్నూలు నవంబర్ 08 (ప్రజాజ్యోతి న్యూస్) జిల్లా ప్రతినిధి** భక్త కనకదాస 538 వ జయంతి వేడుకలు కర్నూలులో ఘనంగా నిర్వహించారు. కనక దాస కాస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత్ర రెడ్డి మాట్లాడుతూ భక్త కనకదాస సమానత్వం, మానవతా విలువలు, భక్తి మార్గం ద్వారా ప్రజలకు న్యాయం, సమాన హక్కుల బాట చూపారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత అని ఆమె అన్నారు.కార్యక్రమంలో. కురువ సంఘ నాయకులు ప్రజాప్రతినిధులు,అధికారులు, భక్తులు,వివిధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గాదిలింగేశ్వర బాబు



**గుంతకల్లు నవంబర్ 8 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలం లోని పాత కొత్తచెరువు గ్రామం నందు కొంగనపల్లి సీనియర్ నాయకులు సురేంద్ర తమ్ముడు కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్ నియోజకవర్గం యువ నాయకుడు ఎన్. గాదిలింగే శ్వర బాబు ( చిన్న బాబు), వైస్సార్సీపీ అనంతపురం జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షులు సుంకప్ప,పాత కొత్తచెరువు గ్రామం సర్పంచ్ మల్లికార్జున, వైస్సార్సీపీ 14వ వార్డు ఇంచార్జ్ వీరేష్ బాబు, ఎంపీటీసీ రామాంజనేయులు, పాత కొత్తచెరువు గ్రామం వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు సహదేవ్, జనార్ధ న్,పాత కొత్తచెరువు గ్రామం వైస్సార్సీపీ ముఖ్య నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ శాసనసభ్యులు శ్రీకాంత్ రెడ్డి గారు సవాల్ విసిరే అర్హత కూడా లేదు

**ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడుమరియు మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పై విమర్శించే అర్హత శ్రీకాంత్ రెడ్డి కి లేదు**

**అభివృద్ధికి చిరునామా తెలుగుదేశం ప్రభుత్వం**


**శ్రీకాంత్ రెడ్డి గారికిప్రజా వేదికలో తేల్చుకుందాం అని సవాలు విసిరిన గాజుల ఖాదర్ బాషా**

**గాజుల ఖాదర్బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు**



**రాయచోటి నవంబర్ 08 ప్రజా జ్యోతి** మాజీ శాసనసభ్యులు శ్రీకాంత్ రెడ్డి గారికి అబద్ధాల శ్రీకాంత్ రెడ్డి అనే బిరుదును రాయచోటి ప్రజలు ఇవ్వడం జరిగిందని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. శనివారం నాడు మంత్రిగారి క్యాంపు కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి గాజుల ఖాదర్ బాషా విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతున్న మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని నాలుగు పర్యాయాలు మైనార్టీల ఓట్లతో గెలిచి మైనార్టీలను మభ్యపెట్టి మైనార్టీలకు ఎటువంటి అభివృద్ధి చేయక వారి ఇళ్లకు వెళ్లి శాలువలు కప్పుకొని వారికి మాయమాటలు చెప్పి కనీసం రాయచోటి మైనార్టీలకు గాని ప్రజలకు గాని ఒక ఇటుక పేర్చినంత సహాయం కూడా చెయ్యలేదని అందుకే రాయచోటి ప్రజలు ఆయనకు మాజీ శాసనసభ్యులు అనే హోదా ఇచ్చారని ఘాటుగా విమర్శించారు మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిపై సవాల్ విసరడము ఆయన అవివేకానికి నిదర్శనం అని తెలిపారు అధికారుల మధ్య కూర్చుని చర్చిస్తాము అని సవాల్ శ్రీకాంత్ రెడ్డి విసురుతారు ఆయనకు కనీస జ్ఞానం ఉంటే ఆ మాట మాట్లాడరు ప్రజలు ఓట్లేశారు అందుకు ప్రజలకు సమాధానం చెప్పాలి కానీ అధికారులకు కాదు అనే జ్ఞానం కూడా లేదా అని తెలిపారు దమ్ముంటే ధైర్యం ఉంటే ప్రజా వేదిక వద్దకు వస్తే మీరు చెప్పిన మాటకు ప్రజలే సమాధానం చెప్తారు మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు శ్రీకాంత్ రెడ్డి గారికి చెప్పే అవసరం లేదన్నారు ఆయన విసిరిన సవాలను మేము స్వీకరిస్తాము ఆ సవాలుకు మేము చాలు దానికి తగిన సమాధానం మేం చెప్తామని శ్రీకాంత్ రెడ్డి గారికి ప్రతి సవాలు విసిరారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కింద రాయచోటిలో 300 కోట్ల రూపాయల డ్రైనేజీ పనులు శ్రీకాంత్ రెడ్డి యొక్క బినామీలు చేయడం జరిగిందని నివాసితులు లేని చోట కాలువలు నిర్మించారని దాని యొక్క పూర్తి వివరాలు తెలియజేసే ధైర్యం దమ్ము ఉన్నదా అని చెప్పే శ్రీకాంత్ రెడ్డి కి ఘాటుగా ప్రశ్నించారు అండర్ డ్రైనేజ్ కాలువల్లో కోట్లాది రూపాయలు దోచుకోవడం జరిగిందని తెలిపారు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు ఈద్గాకు స్థలం ఇప్పించి ఈద్గా నిర్మించడం జరిగిందని మైనార్టీల కొరకు ప్రత్యేకంగా ఖబ్రస్తాన్ కుస్థలం కేటాయించి దానికి ప్రహరీ గోడ నిర్మించింది కూడా తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే అని తెలిపారు రాయచోటి పట్టణ నడిబొడ్డులో షాది ఖానా కొరకు కోట్ల రూపాయల స్థలం కేటాయించి షాదిఖాన నిర్మించింది ఒక తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే అలాగే రాయచోటిలో 80 మసీదులలో ప్రార్థనలు జరుపుతున్న ఇమామ్ మోసం లకు వేతనాలు ఇచ్చింది కూడా గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారే అనితెలిపారు విదేశీ విద్య . మరియు దుల్హన్ పథకం కింద పెళ్ళికాని పేద కుమార్తెల వివాహాల కొరకు 50 వేల రూపాయలు ఇచ్చిన ఘనత కూడా తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు మైనార్టీలకు రంజాన్ తోఫా మసీదు మరమ్మత్తులు కొరకు నిధులు మౌలానా అబ్దుల్ హక్ యూనివర్సిటీ కింద 150 ఎకరాల స్థలము కేటాయించి మరియు ఉర్దూ అధ్యాపకులకు అనేక ప్రోత్సాహాలు ఇచ్చి వారిని సత్కరించింది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అని తెలిపారు మీరు చేసింది శూన్యమని చెప్పేది ఏమీ యు లేక పిచ్చి పట్టి మాట్లాడుతున్నారని ఘాటుగా విమర్శించారు ఇకనైనా అభివృద్ధికి సహకరించాలని శ్రీకాంత్ రెడ్డి కి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రోఫా సాంబశివరెడ్డి నాగార్జున రెడ్డి బసిరెడ్డి కొండారెడ్డి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు

# జెడ్పీహెచ్ఎస్ చాగలమర్రి విద్యార్థుల ప్రతిభ ప్రదర్శన......





**చాగలమర్రి , నవంబర్ 08( ప్రజా జ్యోతి న్యూస్ )** నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఐటి మరియు ఎలక్ట్రానిక్స్ విభాగాల ఆధ్వర్యంలో స్కూల్ లెవెల్ స్కిల్ కాంపిటీషన్లు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ సృజనాత్మక ప్రతిభను, సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించారు. ఐటి ట్రైనర్ ఈ.బాలయ్య మరియు ఎలక్ట్రానిక్స్ ట్రైనర్ జీవీకే రెడ్డి మార్గదర్శకత్వంలో ఈ పోటీలు సజావుగా జరిగాయి. స్కూల్ లెవెల్లో విజయవంతంగా పూర్తయిన ఈ కార్యక్రమం తర్వాత, ఆ టీమ్‌ను డిస్ట్రిక్ట్ లెవెల్ స్కిల్ కాంపిటీషన్ కు ఆహ్వానించారు. అక్కడ విద్యార్థులు తమ ప్రాజెక్టులను డిస్ప్లే చేసి, అవి ఎలా పనిచేస్తాయో వివరంగా ఎక్స్‌ప్లైన్ చేయడం జరిగింది. ఈ ప్రదర్శనకు అధికారులు, టీచర్లు మరియు ఇతర పాఠశాలల ప్రతినిధుల నుండి మంచి ప్రశంసలు అందాయి. ఈ విజయానికి స్కూల్ హెడ్‌మాస్టర్ జీవయ్య టీచర్లు, ట్రైనర్లు, విద్యార్థులు అందరూ సహకరించారు.

# బద్వేలు ప్రైవేట్ ఆసుపత్రుల విచారణ లో జాప్యం జిల్లా వైద్యాధికారుల నిర్లక్ష్యం

**:ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దుల్లపల్లి ప్రభాకర్**



**గోపవరం నవంబర్ 8( ప్రజా జ్యోతి న్యూస్)** శనివారం నాడు బద్వేలు పట్టణంలో అనుమతులు లేని ప్రైవేటు హాస్పిటల్లపై చర్యలు తీసుకోవడంలో జిల్లా వైద్యశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్ పేర్కొన్నారు. శనివారం బద్వేలు పట్టణం లోని సిపిఐ కార్యాలయం నందు ఏఐవైఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో పదుల సంఖ్యలో ప్రైవేట్ హాస్పిటల్లు నిర్వహిస్తున్నప్పటికీ జిల్లా వైద్యారోగ్యశాఖ నుంచి కేవలం 10 హాస్పిటలలకి మాత్రమే అనుమతులు ఉన్నాయని తెలిసినప్పటికీ అధికారుల విచారణలో జాప్యమెందుకు అని ఆయన ప్రశ్నించారు. ఏ ఒక్క హాస్పిటల్ కి కూడా అనుమతులు లేకుండా చట్ట విరుద్ధంగా నడుపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రైవేటు హాస్పిటలతో పాటు కంటి ఆసుపత్రులు, డెంటల్ హాస్పిటల్లు, ఫిజియోథెరపీ, ఆర్ఎంపి లు పదుల సంఖ్యలో హాస్పిటల్లు నడుపుతున్నప్పటికీ కేవలం కొన్ని హాస్పిటల్లకు మాత్రమే జిల్లా వైద్యశాఖ నుండి అనుమతులు ఉన్నప్పటికీ అన్నీ తెలిసిన జిల్లా వైద్యశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు తప్పవని ఆయన హెచ్చరించారు .ప్రతి హాస్పిటల్లో ల్యాబ్ లు నిర్వహిస్తున్నారని ల్యాబ్ టెస్టులకు సంబంధించి ఏ టెస్టుకు ఎంత డబ్బులు తీసుకుంటున్నారో నోటీస్ బోర్డులు పెట్టాల్సి ఉన్న ఏ ఒక్క హాస్పిటల్లో కూడా పెట్టడం లేదని టెస్టులకు ఇష్టానుసారంగా రోగుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారని, అదేవిధంగా హాస్పిటల్లో ఓపి 200/- తీసుకుంటు ఉండటంతో సాధారణ పేద, మధ్యతరగతి ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ కి రావాలంటేనే భయపడేలా ప్రైవేట్ హాస్పిటల్లో యాజమాన్యం మందుల పేరుతో టెస్టుల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. హాస్పిటల్ కి వచ్చే పేషంట్ల పట్ల హాస్పిటల్ సిబ్బంది గౌరవంగా నడుచుకోకుండా ఇష్టానుసారంగా మాట్లాడుతూ పేషెంట్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. బద్వేలు పట్టణంలో కేవలం 10 ప్రైవేటు హాస్పిటల్ మరియు డయాగ్నస్టిక్ సెంటర్లు కు మాత్రమే అనుమతులు ఉన్నాయని మిగతా అనుమతులు లేని ప్రైవేటు హాస్పిటల్, కంటి ఆసుపత్రులు, డెంటల్ హాస్పిటల్లు, ఫిజియోథెరపీ, ఆర్ఎంపి సెంటర్లు, ల్యాబ్లు, మెడికల్ స్టోర్లపై జిల్లా వైద్యశాఖ అధికారులు మరియు డ్రగ్ కంట్రోల్ అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకొని హాస్పిటల్లను, మెడికల్ స్టోర్ లను సీజ్ చేసి డాక్టర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అనుమతులు లేని ప్రైవేట్ హాస్పిటల్ పై చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర ఆరోగ్య శాఖదృష్టికి తీసుకెళతామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ బద్వేలు పట్టణ అధ్యక్షులు మునిరత్నం, డిహెచ్పిఎస్ నాయకులు చంద్ర లు పాల్గొన్నారు.

## రైతులకు సంఘీభావం తెలిపిన కడప ఎంపీ



**నవంబర్ 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** గత కొంత కాలంగా లింగాల మండలంలోని గ్రామాల్లో రైతుల మోటర్ కేబుళ్ల స్టాటర్ల దొంగతనాలపట్ల ఎన్ని విదాలుగా కంప్లైట్లు ఇచ్చినా పోలిసులు చర్యలు తీసుకోకపోవడంతో రైతుల సమస్యలపైనా ప్రభుత్వం పోలీసులు చర్యలు తీసుకోవాలని నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు సంఘీభావం తెలియచేస్తున్న కడప యంపి వైయస్ అవినాష్ రెడ్డి.

## నాణ్యమైన సేవలతో వినియోగదారుల మన్ననలను పొందాలి

**శ్రీకాంత్ రెడ్డి**

**రాయచోటిలో శిష్యాంత్ ట్రేడర్స్ ప్రారంభం**




**రాయచోటి, నవంబర్ 8 ప్రజా జ్యోతి** నాణ్యమైన సేవలు అందించి వినియోగదారుల మన్ననలను పొందాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణంలోని మదనపల్లె రహదారిపై ప్రొప్రైటర్లు పి. సిద్దారెడ్డి, యు. శివారెడ్డి లచే నూతనంగా ఏర్పాటు చేసిన శిష్యాంత్ ట్రేడర్స్" (పెయింట్స్ షాప్) ను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, "వ్యాపారంలో విజయాన్ని సాధించాలంటే నాణ్యతా ప్రమాణాలు, వినియోగదారుల విశ్వాసం ఎంతో కీలకం. యువత కొత్త వ్యాపారాల్లో అడుగుపెడుతూ సమాజానికి ఆదర్శంగా నిలవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిమి హారూన్ బాష, ఎంపిటిసి జగన్ మోహన్ రెడ్డి, దప్పేపల్లె రవి రెడ్డి, శంకర్ రెడ్డి, రఫీ, రంగారెడ్డి, పప్పిరెడ్డి జయచంద్రా రెడ్డి, తాటిగుట్ల శంకర్ రెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సోమవరం నేషనల్ హైవే రోడ్డు ప్రమాదం లో గాయపడిన వారిని కాకినాడ లో పరామర్శించిన తుమ్మలపల్లి రమేష్



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కిర్లంపూడి మండలం, సోమవారం గ్రామం నేషనల్ హైవే మీద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హుటాహుటిన కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి ఎమర్జెన్సీ వార్డుకు వెళ్లి, చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించడం జరిగింది. వారి ఆరోగ్య పరిస్థితిని దగ్గరుండి పరిశీలించారు. హాస్పిటల్ లో చికిత్స అందిస్తున్న వైద్యులతో, మరియు హాస్పిటల్ సూపరిండెంట్ తో మాట్లాడి, వారికి ఏ విధమైన లోటు లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. గాయపడిన వారిని పరామర్శించి వారికి ధైర్యం చెప్పడం జరిగింది. అలాగే ప్రాణాలు కోల్పోయిన యువకుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. పరామర్శించిన వారిలో మత్స తిరుపతి రాయుడు, ఏనుగుపల్లి శ్రీను,అంకం ఓంకృష్ణ, స్వామి ,బీజేపీ రాంబాబు,కాయల మణికంఠ, పాలెం బాబీ తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్



**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం జగంపేట టౌన్ లో సాయి బాలాజీ ఫెర్టిలైజర్స్ అధినేత సానా నాగేంద్ర వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వరుడు నాగేంద్రని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ జేసిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి సూరంపాలెం బాలు, రామవరం ఎంపీటీసీ దొడ్డ శ్రీను, కురుమల్ల నాగేశ్వరరావు, మాదారపు వీరబాబు, సత్తి సోమరాజు, గంధం శ్రీను,అడబాల వీరబాబు తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ రహిత సమాజం కోసం నడుం బిగిద్దాం

## డ్రగ్స్ వద్దు ఆరోగ్యమే ముద్దు
## డ్రగ్స్ అంతం డివైఎఫ్ఐ పంతం
## బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప




**గోపవరం నవంబర్ 8( ప్రజా జ్యోతి న్యూస్)** శనివారం నాడు యువత మహమ్మారి అయిన మత్తు పదార్థాలు డ్రగ్స్ గంజాయి రహిత సమాజం కోసం అందరం కలిసికట్టుగా నడుం బిగిద్దామని బద్వేల్ అర్బన్ సిఐ లింగప్ప తెలిపారు శనివారం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ముద్రించిన పోస్టర్స్ ను ఈరోజు బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ నందు అర్బన్ సీఐ లింగప్ప చేతుల మీదుగాఆవిష్కరించడంజరిగిందిఈసందర్భంగా బద్వేల్ అర్బన్ సిఐ లింగప్ప మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో తెలిసి తెలియని వయసులో యువత మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని అన్నారు యువతకు అవేర్నెస్ కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ యువజన సంఘం నాయకత్వానికి అభినందనలు తెలిపారు ముఖ్యంగా డ్రగ్స్ గంజాయి వంటి వాటికి బానిసవుతున్నారని తద్వారా తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు అన్నారు డ్రగ్స్ గంజాయి వాడిన అమ్మిన నేరమని దానికి కఠిన శిక్షలు ఉన్నాయని వారన్నారు కావున యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా మంచి మార్గంలో నడిచి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు డ్రగ్స్ గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దామని వారు పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు కాదు యువతకు చైతన్యపరిచే కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతుందని అన్నారు డ్రగ్స్ గంజాయి వద్దు ఆరోగ్యమే ముద్దు అన్నారు అందరికీ విద్య అందరికీ ఉపాధి లక్ష్యంగా డివైఎఫ్ఐ యువజన సంఘం ముందుకు సాగడం జరుగుతుందని యువత అందరం కలిసి డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడదామని అన్నారు దీనిపై భవిష్యత్తులో జిల్లా వ్యాప్తంగా సదస్సులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని యువత పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్కే ఆదిల్, ఉపాధ్యక్షులు ఎస్కే ఖలీల్ భాషా డివైఎఫ్ఐ మహిళా కో కన్వీనర్ ఎస్కే ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# మూడో రోజు వైభవోపేతంగా సత్యనారాయణ స్వామి వ్రతం...





- 501 మంది దంపతులచే సత్యనారాయణస్వామి వ్రతం...
- మంత్రయుక్తంగా నిర్వహించిన చండీ హోమం..!
- భారీగా తరలివచ్చిన భక్తులు
- అన్నదానంలో భక్తులకు స్వయంగా వడ్డించిన ఎంపీ వేమిరెడ్డి...
- పూజల్లో పాల్గొన్న భక్తులు, తీర్థ ప్రసాదాల అందజేత...!

**నెల్లూరు బ్యూరో నవంబర్ 8 (ప్రజా జ్యోతి న్యూస్):** నెల్లూరు నగరంలోని వి.ఆర్. సి మైదానం వేదికగా నిర్వహిస్తున్న కార్తీక మాస లక్ష దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా మూడో రోజు ఉదయం.. విశేష చండీ హోమం, 501 మంది దంపతులచే సామూహిక శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి వ్రతం వైభవంగా నిర్వహించారు. మైదానానికి చేరుకున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారికి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గారికి, శ్రీశైల దేవస్థాన ప్రత్యేక ఆహ్వానితులు వేమిరెడ్డి కోటారెడ్డి దంపతులకు అర్చకులు స్వాగతం పలికారు. యాగశాలలో వేద పడింతుల మంత్రోచ్ఛరణల మధ్య విశేష చండీ హోమం నిర్వహించారు. వేదికపై ఏర్పాటు చేసిన శ్రీ సత్యానారాయణ స్వామివారి అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. 501 మంది దంపతులకు ప్రశాంతిరెడ్డి చేతులమీదుగా ప్రసాదాలు అందజేశారు. వేద మంత్రోచ్ఛరణల మధ్య సత్యనారాయణ వ్రతం జరిగింది. అనంతరం భక్తులకు వి.ఆర్.సి మైదానంలో అన్నదానం చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు.. స్వయంగా భక్తులకు అన్నం వడ్డించారు. అన్నదాన కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమాల్లో కార్తీక మాస లక్ష దీపోత్సవ కమిటీ సభ్యులు భాస్కర్ శర్మ, ప్రభాకర్‌రావు, గంధం సునీల్, విజయసారధి, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# "నిరసన ర్యాలీలు జయప్రదం చెయ్యండి"





**నెల్లూరు బ్యూరో నవంబర్ 8 (ప్రజా జ్యోతి న్యూస్):** నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ, వైయస్సార్సీపీ నవంబర్ 12వ నిర్వహిస్తున్న నియోజకవర్గాల వారీగా ప్రజా ఉద్యమ ర్యాలీ పోస్టర్ ను మాజీ మంత్రి మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా??కాకాణి గోవర్ధన్ రెడ్డి గారి సమక్షంలో మాజీ మంత్రివర్యులు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి గారి చేతులు మీదుగా ఆవిష్కరించారు. శాసనమండలి సభ్యులు మేరీగ మురళీధర్ గారు, తూమాటి మాధవ రావు గారు, రాష్ట్ర మాజీ డైరీ డెవలప్మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి గారు, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతి గారు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేక రకాల నిరసన కార్యక్రమాలను చేపట్టింది. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఉద్యమ రూపంలో కొనసాగుతుంది.ప్రజల్లో జగన్మోహన్ రెడ్డి గారి తెచ్చిన మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై నిరసన జ్వాలలు ఎగిసిపడుతున్న చంద్రబాబు పట్టించుకోవడం లేదు. చంద్రబాబు ప్రజల సొమ్మును ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెడుతున్నాడు. చంద్రబాబు ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి, ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఆపాలని జగన్మోహన్ రెడ్డి గారు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుంది.జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజల నుండి సేకరించిన కోటి సంతకాలను రాష్ట్రానికి రాజ్యాంగ నేత అయిన గవర్నర్ గారికి అందించి, మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయకుండా అడ్డుకోవాలని కోరుతాం. భారీ వర్షాలు, తుఫాన్ కారణంగా వాయిదా పడిన నియోజకవర్గాల వారి ప్రజా ఉద్యమ ర్యాలీలను ఈనెల 12వ తేదీ అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించనున్నాం.చంద్రబాబు ప్రజా వ్యతిరేక పాలన ప్రజల్లో తీసుకొని వెళ్లాలని ఉద్దేశ్యంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమ ర్యాలీ అన్ని నియోజకవర్గాల వారీగా నిర్వహిస్తుంది. జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, కందుకూరు నియోజకవర్గంతో సహా, అన్ని నియోజకవర్గాల్లో ప్రజా ఉద్యమ ర్యాలీలు జరుగుతాయి.వైయస్సార్సీపీ ప్రజా ఉద్యమ ర్యాలీలో విద్యార్థులు, తల్లిదండ్రులు, మేధావులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని, చంద్రబాబు ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు సహకరించాలని కోరుతున్నాం. చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయం పై వెనుకకు తగ్గేంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుంది.

## రేపు టిప్పు సుల్తాన్ 275 వ జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం, బైక్ ర్యాలీని విజయవంతం చేయండి



**గుంతకల్లు నవంబర్ 8 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు టిప్పు సుల్తాన్ ఇత్తహదుల్ ముస్లిమీన్ కమిటీ ఆధ్వర్యం లో ఈ నెల 10న సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు పట్టణంలో పాత బస్టాండ్ చింతమాను దగ్గర టిప్పు సుల్తాన్ 275వ జయంతి సందర్భంగా ఆయన స్మరించు కుంటూ ఫాతిహా కానీ నిర్వహించి స్వీట్లు పంచడం అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగు తుందని.ఈ రక్తదాన శిబిరంలో యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ప్రాణాల ను కాపాడాలి తెలిపారు. అలాగే సాయంత్రం 4 గంటలకు బైక్ ర్యాలీ పోర్టర్ లైన్ హజరత్ గులాంషా ఖాద్రీ దర్గా నుండి డి ఎం ఎం గేట్, మెయిన్ రోడ్డు గుండా పొట్టి శ్రీ రాములు సర్కిల్, హజరత్ మస్తాన్ వలి దర్గా వరకు నిర్వహించడం జరుగుతుం దని,కావున పట్టణపుర ప్రజలు ఐక్యవాద భావాలు కలిగిన వ్యక్తులు,రాజకీయ నాయకు లు,వివిధ ప్రజా సంఘాలు, ముస్లిం మైనార్టీ యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా టిప్పు సుల్తాన్ ఇత్తహాద్దు ల్ ముస్లిమీన్ రాష్ట్ర కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎండిఆర్ ఖలీల్, పట్టణ గౌరవాధ్యక్షులు సద్దాం హుస్సే న్, మసూద్ కార్యదర్శి ఇమ్రాన్ పిలుపునిచ్చారు.

## విపిఆర్ నేత్ర ఉచిత కంటి వైద్య శిబిరం..
### గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి..
### కోరిన యువ నాయకులు మారినేని రామకృష్ణ..




**వరికుంటపాడు నవంబర్ 8(ప్రజా జ్యోతి న్యూస్):**తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మారినేని రామకృష్ణ మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా వీపీఆర్ నేత్ర బస్సు కార్యక్రమం స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ నేతృత్వంలో 10/11/25 న సోమవారం నాడు తూర్పురొంపిదొడ్ల గ్రామంలో ఉదయం నుండి సాయంత్రం వరకు గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉంటుంది. ప్రజలు ప్రతి ఒక్కరూ కంటి సమస్య ఉన్నటువంటి వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించడం, అవసరమైన వారికి ఉచితంగా అద్దాలు , మందులు అందించడం, ఇంకా ఎవరికైనా కంటి శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి ఉచితంగా నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉర్దూ స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ:
### ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు నవంబర్ 08(ప్రజా జ్యోతి):** పట్టణంలో ఉర్దూ స్కూల్ విద్యార్థులకు పుస్తకాలను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మైనార్టీ విద్యార్థుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ కోటప్ప, ఉపాధ్యాయులు రోహిణి కుమారి, నిసార్ అహ్మద్, అంబయ్య, నాగరాజు, అబ్దుల్ కలాం, అబ్దుల్లాజీ, చాంద్ భాషా, జహీరా మోబినా, పట్టణ టీడీపీ అధ్యక్షులు మహేష్, టీడీపీ నాయకులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కనకదాస జీవితం ఆదర్శనీయం:
### ఎమ్మెల్యే బీవీ
### ఘనంగా భక్త కనకదాస జయంతి వేడుకలు



**ఏమ్మిగనూరు నవంబర్ 08(ప్రజా జ్యోతి ):** భక్త కనకదాస జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి స్వగృహంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భక్త కనకదాస చిత్రపటానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భక్త కనకదాసు గొప్ప భక్త కవి, సంగీతకారుడు, తత్వవేత్త అని తెలిపారు. భక్త కనకదాసు తన కీర్తనలు , రచనలు ద్వారా సమాజంలోని అసమానతలను రూపుమాపేందుకు కృషి చేయడతో పాటు, సాక్ష్యాత్తు దైవాన్నే తన వైపు తిప్పుకున్నారన్నారు. అలాంటి మహానీయుని జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండువగా నిర్వహించడం ఆనందకరమన్నారు.

## బాలుడి వైద్యం కోసం మరో రూ.2 లక్షలు అవసరం.....
### దాతల సహాయం కోరుతున్న కుటుంబం....




**మర్రిపాడు, నవంబర్ 8(ప్రజా జ్యోతి న్యూస్)** మర్రిపాడు మండలం చిన్నమాచనూరు పంచాయతీ పరిధిలోని కదిరినేనిపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన షేక్ తోహిద్ అనే బాలుడి చేతిలో తారాజువ్వ పేలి తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల్లోకి వెళ్తే గ్రామంలోని బాలుడు ఆకాశ సువ్వ వెలిగించే క్రమంలో అది ఆకస్మికంగా చేతిలోనే పేలిపోయింది. దీంతో అతని చేతి మొత్తం కాలిపోయి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు తోహిద్‌ను నెల్లూరులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడే చికిత్స పొందుతున్నాడు.ఇప్పటివరకు వైద్యానికి సుమారు రూ.2 లక్షలు ఖర్చయినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. వైద్యుల ప్రకారం, ఇన్ఫెక్షన్ రాకుండా ఉండేందుకు ఆపరేషన్ అవసరమని, దానికి ఇంకా 2 లక్షలు కావాల్సి వస్తుందని చెప్పారు.పేద కుటుంబానికి అంత మొత్తం సమకూర్చే స్థోమత లేకపోవడంతో,దాతల సహాయం కోసం విజ్ఞప్తి చేస్తున్నారు. బాధిత చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు దాతలు ముందుకు రావాలని కోరుతున్నారు.సహాయం చేయదలచినవారు 8897794623 నంబర్ ద్వారా సంప్రదించాలని వారు కోరారు.

# కోవూరు నియోజకవర్గాన్ని వరద ముప్పు నుంచి కాపాడండి...

- కనిగిరి రిజర్వాయర్ క్రస్ట్ గేట్లు మరమత్తులు, పెన్నా డెల్టా పరిధిలోని సాగునీటి కాలువలో పూడికతీత పనులకు నిధులు కేటాయించండి.....!
- సాగునీటి రంగంలో కీలక పాత్ర పోషించే లష్కర్లకు జీతాలు చెల్లించండి...
- రహదారులు రక్తమోడుతున్నాయి, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టండి...!
- సాంకేతిక సమస్యల కారణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులకు అందడంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించండి....!
- సమీక్షలతో జాప్యం చేయకుండా పేదల ఇళ్ళు, ఇంటి స్థలాల సమస్యకు పరిష్కారం చూపండి...!
- డెల్టా ప్రాంత వరి కోతల సీజన్ ను దృష్టిలో వుంచుకొని ధాన్య సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయండి...
- గతంలోలా 75 శాతం సబ్సిడీతో మత్స్యకారులకు బోట్లు, వలలు యివ్వండి....
- ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని కలెక్టర్ హిమాన్షు శుక్లా హామి....
- జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.





**నెల్లూరు జిల్లా నవంబర్ 8(ప్రజా జ్యోతి న్యూస్)** పెన్నా డెల్టా ఆధునీకరణకు నిధులు కేటాయించి రైతులను ఆదుకోవాలని కోరారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. నెల్లూరు నగరంలోని జెడ్ పి సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ పెన్నా నది పరివాహక ప్రాంతమైన కోవూరు నియోజకవర్గ భౌగోళిక పరిస్థితులు, 2021 లో వచ్చిన వరదలను దృష్టిలో వుంచుకొని పెన్నానది పొర్లుకట్టలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆమె మంత్రులు మరియు జిల్లా కలక్టర్ దృష్టికి తెచ్చారు. కనిగిరి రిజర్వాయర్ క్రస్ట్ గేట్లు మరమత్తులు చేయడంతో పాటు ప్రస్తుత రబీ సీజన్లో పెన్నా డెల్టా పరిధిలోని సాగునీటి కాలువలో పూడికతీత పనులకు నిధులు కేటాయించాలని కోరారు. పెన్నా నదికి వచ్చే వరదల సందర్భంగా కోతకు గురయ్యే ప్రాంతాలలో రిటైనింగ్ వాల్స్ కట్టి పరిహాక ప్రాంత ప్రజలను వరద ముప్పు నుంచి కాపాడవాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. ఆయకట్టు పరిధిలోని చివరి ఎకరాకు నీళ్లు అందించడంలో సాగునీటి రంగంలో కీలక పాత్ర పోషించే లష్కర్ల జీతాలు వెంటనే చెల్లించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు కోరారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో బోర్ల పై ఆధారపడి వ్యవసాయం చేసుకునే రైతుల కోసం నెల్లూరులోని పెన్నా బ్యారేజ్ ద్వారా దిగువకు నీరు విడుదల చేసి తీర ప్రాంత గ్రామాలలో భూగర్భ జలాల పెంపుకు కృషి చేసి వేసవిలో తాగు, సాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో కొడవలూరు మండలం టపాతోపు, చంద్రశేఖరపురం జంక్షన్, గండవరం బ్రిడ్జి, కోవూరు మండలం రామన్నపాలెం, ఇనుమడుగు శివాలయం తదితర ప్రాంతాలలో నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. పేదలకు ఇళ్ళు, ఇంటి స్థలాల కేటాయింపులో జరుగుతున్న జాప్యాన్ని నియంత్రించాలని ఆమె మంత్రుల దృష్టికి తెచ్చారు. గత ప్రభుత్వం వేసిన లేఅవుట్లలో కనీస మౌలిక సదుపాయాలు లేక ప్రజలు అవస్థలు పడుతున్న విషయాన్ని ఆమె సమీక్షా సమావేశంలో ప్రస్తావించారు. కోవూరు నియోజకవర్గంలో 10 మందికి ఇళ్ళు అవసరముందని, సమీక్షల పేరుతొ జాప్యం చేయకుండా పేదలకు ఇళ్ళు, ఇంటి స్థలాల మంజూరు చేసేలా హౌసింగ్ అధికారులు కృషి చేయాలనన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులకు చేర్చడంలో సాంకేతిక సమస్యలు అడ్డంకిగా మారుతున్నాయన్నారు "అన్నదాత సుఖీభవ", "మత్స్యకార సేవలో" లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు బ్యాంక్ లింకేజి, ఆధార్ కార్డులలో పొరపాట్లు తదితర కారణాలతో అర్హులైన లబ్దిదారులకు అందడంలో జరుగుతున్న జాప్యాన్ని అరికట్టాలని ఆమె జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా దృష్టికి తెచ్చారు. చిన్న, సన్న కారు రైతుల అవసరాలను దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం యిస్తున్న యూరియా కార్డులు నాన్ డెల్టా, మరియు చెరువు భూముల్లో సాగుచేస్తున్న రైతులకు కూడా అందచేసేలా చర్యలో తీసుకోవాలని అధికారులను కోరారు. పెన్నా డెల్టా పరిధిలో రెండవ పంట ధాన్య సేకరణలో జరిగిన జాప్యం కారణంగా అన్నదాతలు నష్టపోయారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ఆవేదన వ్యక్తం చేశారు.

**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా హామి....**

డెల్టా ప్రాంత వరి కోతల సీజన్ ను దృష్టిలో వుంచుకొని ముందుగానే ధాన్య సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మంత్రులు మరియు కలెక్టర్ గార్ల దృష్టికి తెచ్చారు. మత్స్యకారులకు ప్రభుత్వం అందిస్తున్న బోట్లు, వలలను ప్రస్తుత 40 శాతం సబ్సిడీ కాకుండా 2014-19 మధ్య కాలంలో అమలులో వున్న 75 శాతం సబ్సిడీ వర్తించేలా కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు లేవనెత్తిన రైతాంగ సమస్యలు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలులో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తానని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా హామీ యిచ్చారు. క్షేత్ర స్థాయిలో అధికారులు మరియు బ్యాంకర్లను అప్రమత్తం చేసి భవిషత్తులో అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు చేర్చడంలో ఏటివంటి అవాంతరాలు రాకుండా చూస్తానన్నారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధ్యక్షతన నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎన్ఎండి ఫరూఖ్, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీద మస్తాన్ రావు, ఎమ్మెల్సీలు బల్లి కల్యాణ్ చక్రవర్తి, తూమాటి మాధవరావు, శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కాకర్ల సురేష్, కృష్ణా రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావులతో పాటు వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

: పంపన్న గౌడ్,రైతు సంఘం జిల్లా కార్యదర్శి




**ఏమ్మిగనూరు నవంబర్ 08(ప్రజా జ్యోతి ):** ఈ నెల 11వ తేదీన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి పంపనగౌడ్ తెలిపారు.అనంతరంఎమ్మిగనూరు సిపిఐ కార్యాలయంలో రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పంపనగౌడ్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు వేసుకున్న అన్ని రకాల పంటలు అధిక వర్షాలకు నష్టపోవడం జరిగిందని ముఖ్యంగా ఉల్లి పంటకు సంబంధించి గిట్టుబాటు ధర లేక ఉల్లి రైతులు అప్పులు పాలు కావడం జరిగిందని, ప్రభుత్వం నష్టపోయిన ఉల్లే రైతులకు హెక్టర్ కు 50 వేల రూపాయలు నష్టం పరిహారంగా ఇస్తామని కేవలం మాటలు చెప్పి చేతులు దులుపుకోవడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మరో పక్క అధిక వర్షాలకు పత్తి రైతులకు కన్నీరు తప్ప మిగిలింది ఏం లేదని పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాకపోవడంతో పత్తి రైతులు ఆత్మహత్య చేసుకున్న దుస్థితి నెలకుందని కాబట్టి పత్తి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించిన విన్నవించిన ప్రభుత్వం స్పందించక చోటుని చెవులో శంఖం ఊదినట్టు వ్యవహరించిందని, వారు తెలిపారు.మరోపక్క అడపాదడపా రైతులు పత్తిని మార్కెట్ తీసుకెళ్తే గిట్టుబాటు ధర లేక పత్తి రైతు కన్నీరుతో తక్కువ ధరకు వదిలేసి రావడం జరుగుతుందని. ఈ తరుణంలో పత్తి రైతులను ఆదుకోవడానికి ఈ నెల 18 19 తేదీలలో ఆదోనిలో రాష్ట్రస్థాయి పత్తి సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని కాబట్టి ఈ కార్యక్రమానికి పత్తి రైతులు అధికంగా పాల్గొని ఈ యొక్క సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు కెసి జబ్బర్, మొబ్బంజయ్య, బీపీ వెంకటేష్, సిపిఐ నాయకులు రంగన్న, భాస్కర్ యాదవ్, రాజీవ్, విరుపాక్షి, నర్సింలు, మల్లికార్జున గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వద్దు - ఆరోగ్యమే ముద్దు




**బద్వేల్ నవంబర్ 8 (ప్రజా జ్యోతి న్యూస్)** యువత మహమ్మారి అయిన మత్తు పదార్థాలు డ్రగ్స్ గంజాయి రహిత సమాజం కోసం అందరం కలిసికట్టుగా నడుం బిగిద్దామని బద్వేల్ అర్బన్ సిఐ లింగప్ప అన్నారు. శనివారం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ముద్రించిన పోస్టర్స్ ను ఈరోజు బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ నందు అర్బన్ సీఐ లింగప్ప గారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బద్వేల్ అర్బన్ సిఐ లింగప్ప మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో తెలిసి తెలియని వయసులో యువత మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని అన్నారు యువతకు అవేర్నెస్ కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ యువజన సంఘం నాయకత్వానికి అభినందనలు తెలిపారు ముఖ్యంగా డ్రగ్స్ గంజాయి వంటి వాటికి బానిసవుతున్నారని తద్వారా తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు అన్నారు డ్రగ్స్ గంజాయి వాడిన అమ్మిన నేరమని దానికి కఠిన శిక్షలు ఉన్నాయని వారన్నారు కావున యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా మంచి మార్గంలో నడిచి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు డ్రగ్స్ గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని వారు పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ.. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు కాదు యువతకు చైతన్యపరిచే కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతుందని అన్నారు డ్రగ్స్ గంజాయి వద్దు ఆరోగ్యమే ముద్దు అన్నారు అందరికీ విద్య అందరికీ ఉపాధి లక్ష్యంగా డివైఎఫ్ఐ యువజన సంఘం ముందుకు సాగడం జరుగుతుందని యువత అందరం కలిసి డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడదామని అన్నారు దీనిపై భవిష్యత్తులో జిల్లా వ్యాప్తంగా సదస్సులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని యువత పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్కే ఆదిల్, ఉపాధ్యక్షులు ఎస్కే ఖలీల్ భాషా డివైఎఫ్ఐ మహిళా కో కన్వీనర్ ఎస్కే ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## రిమ్స్‌లో ఘనంగా అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవం



**కడప ప్రజాజ్యోతి నవంబర్ 8 :** కడప రిమ్స్ జనరల్ హాస్పిటల్‌లో శనివారం అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిమ్స్ ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ సుశీల, ప్రిన్సిపల్ డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రేడియాలజీ శాస్త్ర ఆవిష్కర్త సర్ విల్హెల్మ్ కాన్రాడ్ రాంట్జెన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎక్స్‌రే ఆవిష్కరణ చరిత్ర, రేడియాలజీ రంగం అభివృద్ధి, ఆధునిక వైద్యరంగంలో రేడియాలజీ ప్రాముఖ్యతపై పవర్‌పాయింట్ ప్రదర్శన నిర్వహించారు.

**అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవం నేపథ్యం**

ప్రతి సంవత్సరం నవంబర్ 8న అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు.1895 నవంబర్ 8న సర్ విల్హెల్మ్ రాంట్జెన్ ఎక్స్‌రేను కనుగొన్న రోజును పురస్కరించుకుని ఈ దినాన్ని జరుపుకుంటారు. మెడికల్ ఇమేజింగ్ ద్వారా రోగ నిర్ధారణను మరింత ఖచ్చితంగా చేపట్టేందుకు రేడియాలజీ ముఖ్యపాత్ర పోషిస్తోంది.

**రిమ్స్‌లో నిర్వహించిన కార్యక్రమ విశేషాలు**

ఈ కార్యక్రమంలో రేడియాలజీ విభాగాధిపతి డాక్టర్ శారద, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజేంద్ర నాయుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డేవిడ్, పీజీ విద్యార్థులు, రేడియోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు

**ఈ సందర్భంగా మాట్లాడిన ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ సుశీల మాట్లాడుతూ:**

"రేడియాలజీ ద్వారా వైద్యులు రోగాన్ని అత్యంత ఖచ్చితంగా నిర్ధారించవచ్చు. ఇది సరైన చికిత్సకు మార్గదర్శకంగా పనిచేస్తుంది. ప్రజలు రిమ్స్‌లో లభించే రేడియాలజీ సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి" అని సూచించారు. రేడియాలజీ ప్రాధాన్యత రోగ నిర్ధారణలో ఖచ్చితత్వం పెరుగుతుంది వైద్య రంగ అభివృద్ధికి కీలకం ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్, సీటీ స్కాన్, వంటి పరీక్షల ద్వారా రోగి శరీర అంతర్గత స్థితిని స్పష్టంగా తెలుసుకోవచ్చు

## మాధవరం యువకుడు జల్లిపాటి రవికి ఎస్వీ యూనివర్సిటీ డాక్టరేట్



**ఒంటిమిట్ట ప్రజాజ్యోతి నవంబర్ 8 న్యూస్** ఒంటిమిట్ట మండలం మాధవరం గ్రామానికి చెందిన యువ పరిశోధకుడు జల్లిపాటి రవి పీహెచ్.డి డిగ్రీని సాధించి గ్రామానికి గౌరవం తెచ్చిపెట్టాడు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్వీయూ) ఆంగ్ల విభాగం నుండి రవికి డాక్టరేట్‌ను కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అధికారికంగా ప్రకటించారు. అనే అంశంపై రవి విశ్లేషణాత్మకంగా, సమగ్రంగా పరిశోధన చేపట్టాడు. ఆంగ్ల విభాగం ప్రధాన ఆచార్యులు ప్రొఫెసర్ జి. ఎం. సందరవిల్లి మార్గదర్శకత్వంలో తన పరిశోధన గ్రంథాన్ని విజయవంతంగా సమర్పించి, విశ్వవిద్యాలయం నిర్దేశించిన అన్ని ప్రమాణాలు, నివేదిక సమీక్ష, వైవా తదితర ప్రక్రియలను పూర్తిచేశాడు. యువకుడు డాక్టరేట్ పట్టా సాధించడంతో మాధవరం గ్రామంలో ఆనందం నెలకొంది. స్థానిక ప్రజలు, బంధుమిత్రులు, స్నేహితులు రవికి శుభాకాంక్షలు తెలియజేశారు. రవి సాధన యువతకు ఆదర్శప్రాయమని గ్రామ పెద్దలు అభినందించారు.

## రాచమల్లు ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో 4 రోజు మొదలైన రిలే నిరాహార దీక్ష




**నవంబర్ 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు మునిసిపల్ ఎగ్సిబిషన్ కు సంబంధించి తెలుగుదేశం పార్టీ కి చెందిన గూత్తేదారుడు సుమారు 1 కోటి రూపాయలు ఎగవేసిన నేపథ్యంలో, తిరిగి ఆ డబ్బును మునిసిపల్ ఖజానాకు చెల్లించేవరకు చేస్తున్న దీక్షల్లో భాగంగా ఇవాళ 4వ రోజు ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి అలాగే మహిళ కౌన్సిలర్ల అధ్యక్షతన ఈరోజు దీక్ష ప్రారంభించడం జరిగినది. ఈ దీక్షికు సంఘీభావంగా మాజీ ఆప్కాబ్ చైర్పర్సన్ శ్రీమతి మల్లెల ఝాన్సీ ప్రొద్దుటూరు పట్టణ మహిళా అధ్యక్షురాలు దానమ్మ. ప్రొద్దుటూరు మండల మహిళా అధ్యక్షురాలు కందుల వాసంతి రాజుపాలెం మండల మహిళా అధ్యక్షురాలు కానాల విజయలక్ష్మి మరియు ప్రొద్దుటూరు పట్టణాధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నెంబర్ మల్లెల రాజారాం రెడ్డి అలాగే కోఆప్షన్ సభ్యులు ప్రొద్దుటూరు, రాజుపాలెం మండలం మహిళా నాయకురాల్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వృత్తి విద్య నైపుణ్య ప్రతిభ సెమినార్లో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** శ్రీకాకుళం నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి వృత్తి విద్యా నైపుణ్య ప్రతిభ సెమినార్లో ఏపీ మోడల్ స్కూల్ వావిలపల్లిపేట, పొందూరు విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. జిల్లా ప్రథమ స్థానాన్ని ఏపీ మోడల్ స్కూల్ పొందూరు సాధించగా, రెండో స్థానంలో గవర్నమెంట్ హై స్కూల్ పొందూరు విద్యార్థులు నిలిచారు. ఏపేరల్ ట్రేడ్ విభాగంలో జిల్లాస్థాయిలో విద్యార్థులు సత్తా చాటారు. విద్యార్థులను గుర్తించి వారిని రాష్ట్రస్థాయి లో ఎంపిక అయ్యేలా చేసిన ఉపాధ్యాయురాలు సిపాన మాలతి విద్యార్థులు హిమవర్ష, సింధు, మృదుల ను అధికారులు అభినందించారు. మొదటి స్థానంలో నిలిచిన ఏపీ మోడల్ స్కూల్ పొందూరు విద్యార్థులు ఈనెల 14వ తేదీన అమరావతిలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నారని ప్రిన్సిపాల్ ప్రభాకర్ తెలిపారు. మొదటి స్థానం రావడంలో ఉపాధ్యాయురాలు సిపానమాలతి కీలక పాత్ర పోషించారని ఇంచార్జ్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, సిబ్బంది , అధికారులు అభినందించారు.

# మొక్కజొన్న వరి కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలి.


**రుద్రవరం నవంబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్** కొనుగోలు కేంద్రాల ఏర్పాటు మద్దతు ధరల అమలు, పంట నష్టపరిహారం కొరకై ఆళ్లగడ్డ ఏడిఏ కార్యాలయం వద్దకు తరలిరండి. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం. ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని రుద్రవరం, సిరివెల్ల,ఆళ్లగడ్డ,చాగలమర్రి మండలాల్లోమొక్కజొన్న, వరి,మిరప,మినుము, బొప్పాయి మొదలగు పంటల సాగు చేసి అధిక వర్షాలు,తుఫాను ప్రభావం వల్ల తీవ్రంగా పంట నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలని, మిగిలి ఉన్న మొక్కజొన్న, వరి పంటలను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకు కొనుగోలు చేయుటకు వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ అనగా బుధవారం ఉదయం11గంటలకు ఆళ్లగడ్డ వ్యవసాయ శాఖ ఏ డి ఏ కార్యాలయం వద్ద జరుగు ధర్నాలో నియోజకవర్గం లోని రైతులందరూ రాజకీయాలకతీతంగా పాల్గొని ధర్నానుజయప్రదం చేయవలసింది కోరుతూ రుద్రవరం మండలం లోనీ కొత్తూరు,కోటకొండ యల్లావత్తుల, శ్రీరంగాపురం, పెద్ద కంబలూరు,అప్పనపల్లి, రుద్రవరం గ్రామాల్లో కరపత్రాలద్వారా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు ప్రచారం నిర్వహించారు. అనంతరం రుద్రవరం మండల కేంద్రం సమీపంలో కొండ మాయ పల్లె వద్ద ఆరబోసిన మొక్కజొన్నలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి. రామచంద్రుడు, సంఘంమండల అధ్యక్షులు గుర్రెడ్డి, మండల నాయకులు వై మద్దిలేటి, తలారి పరమేశ్వరుడు,



మల్లికార్జున, బాల నరసింహుడు, మహమ్మద, హుసేనితో పాటు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి. రామచంద్రుడు మాట్లాడుతూ వదలను బొమ్మాళి అన్నట్లు వర్షం రైతులను వెంటాడుతుంది. పాలకులు కరుణించడం లేదు.రైతులపట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తూ,తాము చేసిన మద్దతు ధరలు అమలు జరపడం లేదు.కనీసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరితే ఇదిగోబొమ్మ ఇదుగో బొమ్మ అన్న చందంగా కాలయాపన చేయడం వల్ల రైతులు మధ్య దళారుల చేతుల్లో నష్టపోతున్నారు. తూకాల్లో మోసం, రేట్లలో తగ్గుదల.2400 రూ కొనుగోలు చేయాల్సిన మొక్కజొన్న కేవలం 1700 రూ లకు అమ్ముకొని నష్టపోతున్నారు. ఒకవైపు పంట నష్టపరిహారం ఇవ్వరు. మరోవైపు కొనుగోలు కేంద్రాలు పెట్టరు మద్దతు ధరలు అమలు జరపరు. కానీ రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్నారు. మొక్కజొన్న పంట కోత ప్రారంభమై నెల రోజులు అవుతుంది. వరి పంట కూడా కోత దశకు వచ్చింది.అందువల్లనే రైతులందరూ రాజకీయాల కతీతంగా కలిసికట్టుగా ప్రభుత్వాన్ని కదిలించడం కోసం నవంబర్ 12న ఆళ్లగడ్డలో జరుగు ధర్నాలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# కూటమి పాలనలో పేద వైద్య విద్యార్థులకు తీవ్ర అన్యాయం

- నిరుపేదలకు వైద్య విద్య , వైద్యం దూరం చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- మెడికల్ కళాశాల ప్రవేటీకరణ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం విరమించుకోవాలి
- వైసిపి నియోజకవర్గ ఇంచార్జి చింతాడ రవికుమార్
- ప్రజలను నమ్మించి మోసం చేసిన నాయకుడు చంద్రబాబు
- వైసిపి ప్రభుత్వం పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది
- జెడ్పీటీసీ లోలుగు కాంతారావు






**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** నిరుపేదలకు వైద్య విద్య , వైద్యాన్ని దూరం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమదాలవలస నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి చింతాడ రవికుమార్ అన్నారు. వైసిపి అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న మెడికల్ కళాశాలల ప్రవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పొందూరు మండలం కింతలి ,కనిమెట్ట గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో రవికుమార్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ హయంలో అప్పటి ముఖ్యమంత్రి పేద విద్యార్థుల కోసం 17 మెడికల్ కళాశాలలను మంజూరు చేశారన్నారు. వీటిలో 7 కళాశాలల నిర్మాణం వివిధ దశల్లో ఉండగా ,బూటకపు హామీలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం అన్యాయంగా పీపీపీ పద్ధతిలో కళాశాలలను ప్రవేటీకరణ చేయడం దుర్మార్గమన్నారు. గతంలో ఒక్క ప్రవేట్ కళాశాలను కూడా రాష్ట్రానికి తీసుకుని రాని చంద్రబాబు ఇప్పుడు మెడికల్ కళాశాలను ప్రవేటీకరణ చేసేందుకు సిద్ధం అవ్వడం ఏమిటని ప్రశ్నించారు. పేదలకు ఉచిత కార్పొరేట్ స్థాయి వైద్యం అందించకుండా కూటమి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ లోలుగు కాంతారావు మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా నమ్మించి మోసం చేస్తున్నారన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయంతో సామాన్య , పేద , మధ్య తరగతి వర్గాలకి అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల నిర్ణయాన్ని వ్యతిరేకించేందుకు కోటి సంతకాల సేకరణ రూపంలో వైసిపి కంకణం కట్టుకుంది అని పేద విద్యార్థులకు వైసిపి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు... ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి , గోకర్ణపల్లి సర్పంచ్ ప్రతినిధి చింతాడ సత్యప్రసాద్ , కోట నాగరాజు , బొడ్డేపల్లి రమణ , కిలాన సూర్యారావు , బొడ్డేపల్లి గంగాధర్ , కొంచాడ అనురాధ , మొదలవలస పాపారావు , పైడి నాగభూషణ రావు , సింగూరు తేజేశ్వర్ రావు , సూర ఆనంద రావు , బొమ్మాల గిరి గుడ్ల మోహన్ , గాడు నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలప్రైవేటీకరణకు ప్రజల్లో వ్యతిరేకత..

**రుద్రవరం నవంబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్ ..** మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రీజేంద్రారెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటు విధానాన్ని ప్రజలు పెద్ద ఎత్తున వ్యతిరేకిస్తున్నారని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రం రుద్రవరంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తున్న కారణంగా ప్రజల మద్దతు కొరకు కోటి శతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూకోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి ఉత్సాహంగా సంతకాలు స్వచ్ఛందంగా చేస్తున్నారన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్మెంట్ పథకం పెట్టారన్నారు. ఆయన కుమారుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక అడుగు ముందుకేసి అమ్మ ఒడి ఫీజు రియంబర్స్మెంట్ తోపాటు మెడికల్ విద్యను ప్రవేశపెట్టారన్నారు. అందులో భాగంగా 17 మెడికల్ కాలేజీలు తీసుకువచ్చారన్నారు. ఇప్పటికీ 8పూర్తి అయ్యాయన్నారు. ఇంకా 10 కాలేజీలు పూర్తికావాల్సి ఉందన్నారు. పూర్తిగా తయారైన పులివెందుల మెడికల్ కాలేజ్ ని 50 సీట్లు కేంద్రం కేటాయిస్తే వాటిని కూడా రాష్ట్ర ప్రభుత్వం వద్దని వ్యతిరేకిచ్చిందన్నారు. నారాయణ చైతన్య కాలేజీలో యాజమాన్లతో కుమ్మక్కై ఎకరా వంద రూపాయలు చొప్పున అమ్మేయడానికి సిద్ధపడ్డారని ఆయన ఆరోపించారు. ఇవే కాక రాష్ట్రంలో రైతులకు పంటకు మద్దతు ధర లేదని తుపానుతో నష్టపోయిన రైతులకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకపోగా ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వలేమని ప్రభుత్వము పూర్తిగా రైతు వ్యతిరేకి ప్రభుత్వంగా మారిందన్నారు. స్కాముల ప్రభుత్వంగా మారిందని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీమాజీ చైర్మన్



వైసిపి సీనియర్ నాయకులు గంధం రాఘవరెడ్డి, ఎంపీపీ బాలస్వామి, మండల వైసీపీ కన్వీనర్ ప్రసాద రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు ఎర్రం నర్సిరెడ్డి, పాణ్యం నాగేష్, సూలం ప్రభాకర్, జయరాముడు, కాంతారెడ్డి,మదర్ సాహెబ్, రమణారెడ్డి, టిఏ నరసింహారావు, జాకీర్ హుస్సేన్, గఫూర్ సాహెబ్, బాలేశ్వర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల పిపిపి విధానం వల్ల పేద బడుగు బలహీన వర్గాలకు వైద్యవిద్య దూరం

**మెడికల్ కాలేజీల పిపిపి వ్యతిరేకంగా పులివెందులలో ఏ ఐ ఎస్ ఏ 48 గంటల నిరాహార దీక్ష**

**వైద్య విద్యను పిపిపి పేరుతో అమ్మకానికి పెట్టడం సిగ్గుచేటు: ఏ ఐ ఎస్ ఏ రాష్ట్ర కార్యదర్శి నాగార్జున**

**నవంబర్ ఎనిమిది డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ (పిపిపి) విధానంలో ప్రైవేట్ చేతులకు అప్పగించడం వైద్య విద్యా రంగానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పులివెందుల మినీ సెక్రటేరియట్ ముందు 48 గంటల సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు.ఈ దీక్షను ఏ ఐ ఎస్ ఏ రాష్ట్ర కార్యదర్శి ఎస్. నాగార్జున పులమాలలు వేసి ప్రారంభించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు శివకుమార్, తుమ్మల లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వ వైద్య కళాశాలలను 66 సంవత్సరాల పాటు పిపిపి విధానంలో ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నం. 590 తక్షణమే ఉపసంహరించుకోవాలని. ప్రభుత్వ సొమ్ముతో కట్టిన మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం ఏంటని ప్రశ్నించారు. పిపిపి వల్ల పేద, మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షలా మారుతుంది.” అని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు యువగళం పాదయాత్రలో నారా లోకేష్ గత ప్రభుత్వం తెచ్చిన జీవో నెం.108 రద్దు చేసి ఉచిత వైద్య విద్య అందిస్తాం అని హామీ ఇచ్చి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక హామీలను విస్మరించారని పిపిపి అంటే ప్రైవేటైజేషన్ కాదని చెప్పడం ప్రజలను మోసం చేస్తు వారిని మసిపూసి మభ్యపెట్టే ప్రయత్నమన్నారు. పిపిపి వల్ల వైద్య విద్య పూర్తి వ్యాపారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ




విధానాన్ని వెంటనే విరమించుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను చైతన్యం చేస్తూ ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ దీక్షకు ప్రజా సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు వైసిపి నాయకులు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసా కడప జిల్లా కో-కన్వీనర్ దినేష్, కమిటీ సభ్యులు నరేష్, పులివెందుల నగర నాయకులు తాయిర్, మహేంద్ర, నాగేశ్వరి, శ్యామల, జ్యోతి, జోష్న, నాగవేని తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవి ప్రిన్సిపాల్ వేధింపులను ఖండిస్తున్నాం

**- దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు సాకేటి నాగరాజు**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :**మండలం లోలుగు కె.జి.బి.వి. విద్యార్థిని వందన రెండునెలలు క్రితం ఆత్మ హత్య చేసుకోవడానికి కారణమైన ప్రిన్సిపాల్ లలిత కుమారి,టీచర్ల వేధింపులను ఖండిస్తున్నామని వారిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు సాకేటి నాగరాజు డిమాండ్ చేశారు. కులం పేరుతో దూషించడం, విద్యార్థిని తల్లిని అవమానిస్తూ విద్యార్థి వందన ను అవమాన పరచడం వలననే ఆత్మ హత్య కు పాల్పడిందని విద్యార్థి ఆత్మ హత్య ప్రయత్నానికి కారణమైన ప్రిన్సిపాల్ లలిత కుమారి ని సస్పెండ్ చేయాలని కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ దర్యాప్తు జరిపి ప్రిన్సిపాల్ పైన, టీచర్లు పైన తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సంఘటనపై జిల్లా స్థాయిలో దళిత,ఆదివాస సంఘాలతో చర్చించి తదుపరి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి వారిపై కఠిన చర్యలను తీసుకోని పక్షంలో ధర్నా కు పిలుపు ఇస్తామని తెలిపారు.

## అహోబిలంలో తాగునీటి కటకట




**ఆళ్లగడ్డ నవంబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన దిగువ అహోబిలంలో నీటి కోసం ప్రజలు నానా పాట్లు పడుతున్నారు. స్థానిక ఇందిరమ్మ కాలనీలో ఉన్న రక్షిత మంచినీటి పథకం మరమ్మతులకు గురి కావడంతో గత నాలుగు రోజులుగా నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మోటార్ సైకిల్లు, సైకిళ్ల కు బిందెలు కట్టుకొని కిలోమీటర్ల మేర దూరం వెళ్లి ప్రజలు నీటిని తెచ్చుకోవాల్సి వస్తున్నది. పుణ్యక్షేత్రం కావడంతో ప్రతినిత్యం వేలాదిమంది యాత్రికులు కూడా ఇక్కడికి వస్తుంటారు. నీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పంచాయతీ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత అధికారులు వెంటనే చర్య తీసుకుని గ్రామంలో నీటి కష్టాలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## డస్ట్ బిన్ లు లేక పారిశుద్ధ్య కార్మికుల ఇక్కట్లు



**ఆళ్లగడ్డ నవంబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు చెత్త సేకరణ కోసం కనీసం చెత్తబుట్టలు కూడా చాలినన్ని లేకపోవడంతో పారిశుద్ధ్య కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్లాస్టిక్ డస్ట్ బిన్లు అన్ని చిల్లులు పడి పాడయి పోవడంతో విధి లేని పరిస్థితులలో కార్మికులు సంచులలో చెత్తను సేకరిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కమిషనర్, శా నిటరీ ఇన్స్పెక్టర్ లు వెంటనే స్పందించి పారిశుద్ధ కార్మికులకు చెత్తబుట్టలు సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## నలుగురు ఉపాధ్యాయులు విధులకు గైరాహాజరపై గ్రీవెన్స్ కార్యక్రమంలో కలెక్టరకు ఫిర్యాదు చేసిన విద్యార్థి సంఘం నాయకులు.




**అనంతగిరి మండలం. నవంబర్ 8. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం. కివర్ల పంచాయితీ బుడ్డి గరువు . పెద్దకోట పంచాయతీ చింతలపాలెం. జీనబాడు పంచాయతీ దాయత్రి. మద్రేభూ గ్రామాలలోగల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల నలుగురు ఉపాధ్యాయులు విధులకు సక్రమంగా హాజరుకాకుండా పాఠశాలల విద్యార్థులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు విద్యార్థులను విద్యకు దూరం చేయడం తదితర కారణాలతో పాడేరు ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిరునామాతో సదరు ఉపాధ్యాయులపై కఠిన చర్యలు కోరుతూ ఫిర్యాదు చేయడం జరిగిందని విద్యార్థి సంఘం అరకు జోన్ నాయకుడు చంటి శనివారం నాడు విలేకరులను కలిసి తెలిపారు. అంతేకాకుండా గ్రామస్త లు ఫిర్యాదు రూపంలో అనంతగిరి మండల విద్యాశాఖ అధికారికి తెలియపరిచిన అధికారి ఎటువంటి చర్యలు తీసుకోలేదని అధికారి నిర్లక్ష్యంపై కూడా గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశామని ఆయన అన్నారు. సకాలంలో జిల్లా అధికారులు చర్యలు తీసుకోకపోతే విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పాడేరు ఐటీడీఏ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం చేపడతామని తెలిపారు.

## కడప పార్లమెంట్ ఇంచార్జ్ మూసాని శ్రీనివాస్ రెడ్డిని కలిసిన ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా.



**నవంబర్ 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కడప పార్లమెంట్ ఇంచార్జ్ మూసాని శ్రీనివాస్ రెడ్డి గారిని హైదరాబాద్ లోని వారి స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలిసిన ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గానికి సంభదించిన అనేక విషయాల గురించి సుధీర్గంగా చర్చించడం జరిగింది. రాష్ట్రంలో ఓటు చోరీ ఉద్యమంలో అధ్యధిక సంతకాలు సేకరించినందున ఇర్ఫాన్ బాషాని అభినందించిన మూసాని శ్రీనివాస్ రెడ్డి. ప్రొద్దుటూరు నియోజకవర్గం లో చేసిన కార్యక్రమాల గురించి, చేస్తున్న కార్యాక్రమాల గురించి, భవిష్యత్తు కార్యాచరణ గురించి సుధీర్గంగా చర్చించారు. శ్రీనివాస్ రెడ్డి కీలక సలహాలు సూచనలను అందించారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజల సమస్యల మీద ఎప్పటికప్పుడు గళం విప్పాలని, కాంగ్రేస్ పార్టీని ఇంకా బలోపేతం చేసే విధంగా కార్యాచరణ చేసుకొని షర్మిలమ్మను ముఖ్యమంత్రి చేసుకునే ధ్యేయంగా పని చేయాలని కోరారు.

# జిల్లా అభివృద్ధి సమీక్షా మండలిలో చర్చించిన అన్ని సమస్యల పరిష్కారానికి కృషి

**అందరి సమన్వయంతో మొంథా తుపాను నష్టాల్ని నివారించగలిగాం**
**వ్యవసాయం, జలవనరులు, జాతీయరహదారులపై సుదీర్ఘంగా చర్చించాం**
**జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్**
**ఇక ప్రతి డిడిఆర్‌సి సమావేశంలో జాతీయ రహదారుల భద్రతపై ప్రత్యేకంగా చర్చ**
**ప్రజల ప్రాణాలను కాపాడడమే ప్రధాన లక్ష్యం : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

**నెల్లూరు, నవంబర్ 8 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి (డిడిఆర్‌సి) సమావేశంలో చర్చించిన అన్ని సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. శనివారం ఉదయం నెల్లూరు నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి సమావేశం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధ్యక్షతన నిర్వహించగా, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీద మస్తాన్ రావు, ఎమ్మెల్సీలు బల్లి కల్యాణ్ చక్రవర్తి, తూమాటి మాధవరావు, శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కాకర్ల సురేష్, కృష్ణా రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయం, జలవనరులు, గృహనిర్మాణం, జాతీయ రహదారుల ప్రాజెక్టులు, రోడ్డు ప్రమాదాల నివారణ మొదలైన అంశాలపై మంత్రులు చర్చించారు. ఆయాశాఖల అధికారులు నివేదికలను సభ్యులకు వివరించారు. ఎమ్మెల్యేలు పలు సమస్యల పరిష్కారంపై మంత్రుల దృష్టి తీసుకొచ్చారు. సమావేశం అనంతరం జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్ మీడియాతో మాట్లాడుతూ మొంథా తుపానును సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు అందరూ సమన్వయంతో పనిచేసి నష్టాలను నివారించగలిగామని, ఎక్కడా ప్రాణ, ఆస్తినష్టం లేకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు కష్టపడిపనిచేశారన్నారు. డిడిఆర్‌సి సమావేశంలో ప్రధానంగా వ్యవసాయ అనుబంధశాఖలు, ఇరిగేషన్, జాతీయ రహదారులపై మంచి చర్చ జరిగిందన్నారు. రాష్ట్రమంతా రబీ మొదలు కాగా, నెల్లూరుజిల్లాలో ఖరీఫ్ ఇప్పుడు మొదలవుతుందని, ఈ సీజన్లను మార్పు చేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలు తన దృష్టికి తీసుకొచ్చారని, ఈ విషయమై సీఎం చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇరిగేషన్‌కు సంబంధించి నీటి కేటాయింపులపై చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మెట్టప్రాంతాల్లో వాణిజ్య పంటల వైపు మొగ్గుచూపేలా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సూచించారని చెప్పారు. జాతీయ రహదారులపై సమావేశంలో చర్చించినట్లు చెప్పారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు ఎన్‌హెచ్ అధికారులతో భద్రతాచర్యలపై చర్చించామని చెప్పారు. ఎమ్మెల్యేలతో చర్చించి జాతీయరహదారుల కూడళ్ల వద్ద అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని, ఎమ్మెల్యేల సూచనల మేరకు రోడ్డు భద్రతకు చర్యలు తీసుకొనేలా ఎన్‌హెచ్ అధికారులకు సూచించినట్లు చెప్పారు.

**ఇక ప్రతి డిడిఆర్‌సి సమావేశంలో జాతీయ రహదారుల భద్రతపై ప్రత్యేకంగా చర్చ**
**ప్రజల ప్రాణాలను కాపాడడమే ప్రధాన లక్ష్యం : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఇక ప్రతి డిఆర్‌సి సమావేశంలో జాతీయ రహదారులపై ప్రత్యేకంగా చర్చించేందుకు అజెండాలో చేర్చాలని అధికారులను ఆదేశించారు. ఆత్మకూరులో వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, జిల్లావ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల పట్ల మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఎందరో అమాయకులైన ప్రజలు ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు, తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై ఇక నుంచి ప్రతి డిఆర్‌సి సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ఎన్‌హెచ్ అధికారులందరూ రోడ్డుభద్రతకు సంబంధించి, చేపడుతున్న ప్రాజెక్టు వివరాలను ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేకు తెలియజేయాలన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడడమే ప్రధాన లక్ష్యంగా మంత్రి ఆనం స్పష్టం చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు రైతులకు ప్రత్యామ్నాయ పంటలవైపు మొగ్గ చూపేలా అవగాహన కల్పించాలన్నారు. భూసార పరీక్షలు చేసి ఆ భూమి ఏ పంటకు అనుకూలమో గుర్తించి ఆ పంటలు వేసేలా ప్రోత్సహించాలని సూచించారు. రాజ్యసభసభ్యులు బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీని ఆక్వారైతులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఆక్వారైతులకు 1.50 పైసలకే విద్యుత్ ఇచ్చే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ 90శాతం మేర పూర్తయ్యిందని, పెండింగ్‌లో వున్న బ్రిడ్జినిర్మాణం, వేలంహాలు మొదలైన 10శాతం పనులు పూర్తి చేయాలని కోరారు. మత్స్యకారులకు పెద్దబోట్లు కొనుగోలు చేసేందుకు సబ్సిడీతో పాటు బ్యాంకర్ల నుంచి రుణాలు మంజూరయ్యేలా అధికారులు దృష్టిపెట్టాలన్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ గృహనిర్మాణంలో అక్రమాలకు పాల్పడిన కాంట్రాక్టర్ల నుంచి రికవరీ చేసి పేదల ఇళ్లను పూర్తి చేయాలన్నారు. అనేక ఇళ్ల బేస్మెంట్లు కూడా చాలా నాసిరకంగా వున్నాయని చెప్పారు. ఈ విషయమై తగిన చర్యలు తీసుకుని పేదలకు నాణ్యమైన ఇళ్ల నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు.నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ మొంథా తుపాను వలన నష్టపోయిన పశు పోషకులకు అందించే పశుదాణాను అన్ని నియోజకవర్గాలతో సమానంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి కూడా కేటాయించాలన్నారు. ఉపాధిహామీ




పనుల కేటాయింపుల్లో కూడా నెల్లూరు రూరల్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో చాలా మంది రైతులకు సాంకేతిక కారణాలతో అన్నదాత సుఖీభవ నిధులు జమకాలేదని, ఈ విషయమై అధికారులు పరిష్కరించి రైతుల నగదు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. హౌసింగ్‌లో అనేక అక్రమాలు జరిగాయని, చాలా ఇళ్లు అసంపూర్తిగా మిగిలిపోయాయని, ఈ సమస్యపై ఆలోచన చేసి ఒక కొలిక్కి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాలని మంత్రులు, కలెక్టర్‌ను కోరారు. రహదారి ప్రమాదాలు నివారించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ మొంథా తుపాను వల్ల కావలి నియోజకవర్గానికి భారీగా నష్టం వాటిల్లిందని, ఎక్కువగా వరినారుమళ్లు నీటిమునిగి రైతులు నష్టపోయారన్నారు. రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు ఇవ్వాలని కోరారు. చాలా పశువులు కూడా మృతిచెందాయని, పశుపోషకులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు తీరప్రాంతంలో 70బోట్లకు సంబంధించి రెన్యూవల్ లైసెన్సులను మత్స్యకారులకు వెంటనే మంజూరు చేయాలని కోరారు. అలాగే రోడ్డు ప్రమాదాల్లో అనేకమంది మరణించారని, నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఇరిగేషన్ కాలువలను మరమ్మతులు చేయాలని, మెయింటెనెన్స్ పనులు చేపట్టాలని కోరారు. గృహనిర్మాణంలో అక్రమాలను అరికట్టి, అర్హులందరికి ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఒక యాక్షన్ ప్లాన్ ప్రకారం గృహనిర్మాణంలో ముందుకెళితే తప్ప ఈ సమస్యకు పరిష్కారం కాదన్నారు. వెంటనే తగిన చర్యలు చేపట్టాలని కోరారు. తొలుత రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యలను డిటిసి చందర్ వివరించారు. నిబంధనలు పాటించని ప్రైవేటు బస్సుల యాజమాన్యాలపై కేసులు నమోదు చేస్తూ బస్సులను సీజ్ చేస్తున్నామని డిటిసి చందర్ తెలిపారు. రాష్ట్రంలోనే అత్యధికంగా 60 బస్సులను సీజ్ చేస్తే ఒక్క నెల్లూరు జిల్లాలో 30 బస్సులను సీజ్ చేసినట్లు ఆయన సభ్యులు వివరించారు. ప్రతి బస్సును కూడా క్షుణ్ణంగా తనిఖీ చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జడ్పీ ఇన్‌చార్జి సిఇవో శ్రీధర్‌రెడ్డి, వివిధశాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మూడో రోజు వైభవోపేతంగా సత్యనారాయణ స్వామి వ్రతం

- 501 మంది దంపతులచే సత్యనారాయణస్వామి వ్రతం
- మంత్రయుక్తంగా నిర్వహించిన చండీ హోమం
- భారీగా తరలివచ్చిన భక్తులు
- అన్నదానంలో భక్తులకు స్వయంగా వడ్డించిన ఎంపీ వేమిరెడ్డి
- పూజల్లో పాల్గొన్న భక్తులు, తీర్థ ప్రసాదాల అందజేత

**నవంబర్ 8 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** నెల్లూరు నగరంలోని వి.ఆర్. సి మైదానం వేదికగా నిర్వహిస్తున్న కార్తీక మాస లక్ష దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా మూడో రోజు ఉదయం.. విశేష చండీ హోమం, 501 మంది దంపతులచే సామూహిక శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి వ్రతం వైభవంగా నిర్వహించారు. మైదానానికి చేరుకున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారికి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గారికి, శ్రీశైల దేవస్థాన ప్రత్యేక ఆహ్వానితులు వేమిరెడ్డి కోటారెడ్డి దంపతులకు అర్చకులు స్వాగతం పలికారు. యాగశాలలో వేద పడింతుల మంత్రోచ్ఛరణల మధ్య విశేష చండీ హోమం నిర్వహించారు. వేదికపై ఏర్పాటు చేసిన శ్రీ సత్యానారాయణ స్వామివారి అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. 501 మంది దంపతులకు ప్రశాంతిరెడ్డి చేతులమీదుగా ప్రసాదాలు అందజేశారు. వేద మంత్రోచ్ఛరణల మధ్య సత్యనారాయణ వ్రతం జరిగింది. అనంతరం భక్తులకు వి.ఆర్.సి మైదానంలో



అన్నదానం చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు.. స్వయంగా భక్తులకు అన్నం వడ్డించారు. అన్నదాన కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమాల్లో కార్తీక మాస లక్ష దీపోత్సవ కమిటీ సభ్యులు భాస్కర్ శర్మ, ప్రభాకర్‌రావు, గంధం సునీల్, విజయసారధి, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్పస్వామి పడి పూజ

అయ్యప్ప శరణుగోషతో మార్మోగినశివాలయం

**నవంబర్ 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కాశినాయన మండలంలోని ఆను వారిపల్లి- కోడిగుడ్లపాడు గ్రామాల మధ్యలో వెలసిన శివాలయంలో వైభవంగా అయ్యప్పస్వామి పడి పూజ జరిగింది. ఈసందర్భంగా శివాలయం ప్రాంగణం అయ్యప్ప శరణుగోషతో మార్మోగింది .గ్రామస్థులు, అయ్యప్ప స్వాముల ఆధ్వర్యం లో శనివారం అయ్యప్పస్వామి పడి పూజమహోత్సవం గురుస్వాములు వెంకటేశ్వర్లు, రాజేంద్రస్వాముల ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమం జరిగింది.మొదట అయ్యప్పస్వామి ఆలయంలో ఏవిధంగా18 మెట్లు ఉన్నాయో అలాగే అరటి మట్టలతో తయారుచేసి, రంగురంగుల పూలతో అందంగా అలంకరణ చేసి మంత్రోచ్చారణ మధ్య సాగింది. శివాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రత్యేక వేదికపై అయ్యప్ప ,గణపతి, సుబ్రమణ్యం కలిశంఉత్తవ మూర్తు లకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. పంచామృత అభిషేకంనిర్వహించి అర్చన, అష్టోత్తర శతనావలి జరిపారు. పదునెట్టాంబడిపి ప్రత్యేకపూజలను నిర్వహించిన గురుస్వామి అయ్యప్ప స్వాములచే కర్పూర హరతులను అందించారు. ఈసందర్భంగా అయ్యప్ప



స్వాములు చేసిన భజనలతో ఆప్రాతం భక్తి గీతాలతో మారుమోగింది.అయ్యప్పస్వాములకు భిక్ష పడిపూజ లో దాదాపు కాశినాయన పోరుమా మిళ్ల మండ లాలకు సంబంధించి 500మందిఅయ్యప్పస్వాము లు,2వేల మందిక పైగా బయటిగ్రామ స్తులు పాల్గొన్నారు. వీరికి శనివారం మధ్యాహ్నం కోడిగుడ్లపాడు గ్రామా నికి చెందిన తల్లపురెడ్డి ప్రభాకర్ రెడ్డి, చిన్నాయపల్లికి చెందిన గుర్రాల శంకర్ రెడ్డిలు భిక్షఏర్పాటు చేశారు. రాత్రికి వచ్చిన అందరికి అన్నదానం చేశారు.అందరూ భక్తి పారవశ్యం లో మునిగిపోయారు.

## స్మార్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌తో రాష్ట్ర స్థాయికి రుద్రవరం ఏపీ ,ఎం,ఎస్ విద్యార్థులు....

**సంగెపు నాగేశ్వర రావు**




**రుద్రవరం నవంబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం ఆదర్శ పాఠశాల ఏపీ ఎమ్ ఎస్ రుద్రవరం విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగిన స్కిల్ కంపిటీషన్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి, అగ్రికల్చర్ ట్రేడ్ విభాగం నుండి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు తెలిపారు.జిల్లా స్థాయిలో 7 వ తేదీన జరిగిన ఈ పోటీలలో అగ్రికల్చర్ విభాగం బృందం మొదటి స్థానాన్ని సాధించి, రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. విద్యార్థుల కృషి, ఒకేషనల్ ఉపాధ్యాయుల జ్యోతి ప్రియ,హరి నిబద్ధత, బృందస్ఫూర్తి ఫలితంగా ఈ గౌరవం లభించింది అన్నారు. ఈ విజయానికి అగ్రికల్చర్ ట్రైనర్ జ్యోతి ప్రియా ఆధ్వర్యంలో విద్యార్థులు రూపొందించిన సోలార్ పవర్ స్మార్ట్ ఇరిగేషన్ ఇన్నోవేటివ్ ప్రాజెక్ట్ ప్రధాన పాత్ర పోషించింది. ఈ ప్రాజెక్ట్ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించి, ఈ నెల 15వ తేదీన జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీకి ఎంపిక అయింది అన్నారు. సంబంధిత ఒకేషనల్ ఉపాధ్యాయ బృందం అందించిన మార్గదర్శకత్వం, అలాగే ఎటిల్ విద్యార్థుల సాంకేతిక సహకారం తల్లిదండ్రులు, విద్యార్థులు, సిబ్బంది అందరూ ఈ విజయాన్ని ఆనందంగా స్వాగతించారు. సహకరించిన ఉపాధ్యాయ బృందానికి ఆఫీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిని కలిసిన వైసిపి నాయకులు.



**విడవలూరునవంబర్ 8 ప్రజా జ్యోతి** విడవలూరు మండలం లో ని వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు దండిగుంట గ్రామం రామతీర్థం గాదిలదిన్నె,వరిని వీరారెడ్డిపాలెంవైసీపీ నాయకులు నార్త్ రాజుపాలెం విసిఆర్ గెస్ట్ హౌస్ నందు వారు నివాసంలో పూల మొక్కను అందజేసే మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ కాటంరెడ్డి నవీన్ రెడ్డి, అనపల్లి ఉదయ భాస్కర్,కాగోళ్లు మస్తానయ్య ఈదురు మల్లికార్జున,అన్న రామచంద్రయ్య, రత్నం,శివ, హరీష్,వెంకట్రావు, కిషోర్,ప్రసాద్ తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కాకాణి ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించిన మాజీ మంత్రి నల్లపరెడ్డి




**కోవూరు నవంబర్ 8 ప్రజా జ్యోతి** ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుంది. ఇందులో భాగంగా ఈనెల 12న వై.యస్.ఆర్.సిపి ప్రజా ఉద్యమం పేరుతో 175 అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన ర్యాలీలు నిర్వహించనున్న నేపథ్యంలో నెల్లూరు జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పిఎసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వైయస్సార్సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో శాసన మండలి సభ్యులు తుమ్మాటి మాధవరావు, మేరీగా మురళీధర్ , మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి వీరి చలపతిరావు, జిల్లా రైతు విభాగ అధ్యక్షులు శివుని నరసింహారెడ్డి , కోవూరు మండల పార్టీ అధ్యక్షులు అత్తిపల్లి అనూప్ రెడ్డి , వైసీపీ సీనియర్ నాయకులు కలువ బాల శంకర్ రెడ్డి మరియు పార్టీ అనుబంధం విభాగాల సభ్యులు, మరియు వైసీపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ పదవుల్లో ఉన్న నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## మా సమస్య ఇంతేనా. తీర్చే నాధుడే లేడా



**విడవలూరు నవంబర్ 8 ( ప్రజా జ్యోతి)** మండలంలోని చౌక చర్ల ఎస్టీ కాలనీలో గ్రామానికి చెందిన గిరిజనులు మా మోటర్ ఇంతేనా నాలుగు రోజులైనా స్పందించరా అనిఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ అధికారులకు తమబోడు పట్టించుకోవడంలేదని మీడియా సమావేశం నిర్వహించారు కాలి బిందులతో కాలనీలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మా కాలనీలో సుమారు 24 కుటుంబాలు ఉన్నాయని పంచాయతీ మోటర్ పై ఆధారపడి త్రాగునీరును పట్టుకుంటున్నామన్నారు త్రాగునీరును పట్టుకుంటున్నామన్నారు. అయితే మోటార్ బోర్లు సుమారు నాలుగు రోజుల నుంచి మరమ్మత్తులకు గురవటం మూలంగా నీటికి నానా ఇబ్బందులు పడుతున్నామని పంచాయతీ అధికారులకు పలుమార్లు చెప్పకుండా వారు మరమ్మత్తులు చేస్తారని కాలం గడుపుతున్నారని ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని తమకు తాగు నుండి ఏర్పాట్లు చేయాలని కోరారు.

# విధులకు ఎగనామం పెట్టి విహారయాత్రలో అయ్యవార్లు.

**వారి స్థానంలో డిప్యూటేషన్ పై ఇతర పాఠశాలల టీచర్లు**
**వారి పై చర్యలు తీసుకోవాలని డి ఇ ఓ కి వినతి.**
**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి డిమాండ్.**



**నవంబర్ 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రభుత్వ పాఠశాలలకు పని దినమైన శనివారం మైదుకూరు మండల పరిధిలోని నంద్యాలం పేట స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని పలు ఉపాధ్యాయులు విధులకు ఎగనామం పెట్టి, విహారయాత్రలో మునిగితేలుతుండడం దుర్మార్గమని వీరిపై జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కడప డిఈఓ ఆఫీస్ నందు డీఈఓ శంషుద్దీన్ కి వినతి పత్రం అందించిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి. విధులకు ఎగనామం పెట్టి విహార యాత్రలో విహరిస్తున్న ఉపాధ్యాయులు పనిచేస్తున్న పాఠశాలలను శనివారం ఉదయం ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల మొంథా తుఫాను ప్రభావం చేత విద్యాశాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా పాఠశాలకు మూడు రోజులు సెలవులు ప్రకటించారని, వాటి స్థానంలో కాంపెన్సేటరీ గా రెండవ శనివారాన్ని పని దినంగా పేర్కొంటూ జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్యాలు పాఠశాలలను నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు ఇచ్చారని పేర్కొన్నారు. అయితే విద్యాశాఖ అధికారి ఆదేశాలను బేఖాతారు చేస్తూ మైదుకూరు మండలం, నంద్యాలపేట స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో పది పాఠశాలలు చెందిన ఉపాధ్యాయులు నిబంధనలకు విరుద్ధంగా సెలవులు పెట్టి రెండు రోజులపాటు విహారయాత్రకు బయలు దేరారన్నారు. వీరి స్థానంలో మండల పరిధిలోని కొంతమంది ఉపాధ్యాయులను, సీఆర్పీలను విహారయాత్రకు వెళ్లిన వారి స్థానంలో డిప్యూటేషన్ పై విధులు కేటాయిం చారన్నారు. నిబంధనల ప్రకారం ఒక పాఠశాలలో 50 శాతానికి మించి ఉపాధ్యాయులకు సెలవులు మంజూరు చేయకూడదనే స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ మైదుకూరు మండల విద్యాశాఖాధికారి పద్మలత నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. నంద్యాలం పేట క్లస్టర్ పరిధిలోని జాండ్లవరం, ఎన్.పెద్దశెట్టిపల్లి, నంద్యాలం పేట స్పెషల్, శివపురం హెచ్ డబ్ల్యు, ఎన్.ఎర్రబల్లి ప్రాథమిక పాఠశాలలో ఏకోపాధ్యాయులు పనిచేస్తున్నప్పటికీ అందరూ ఒకేసారి సెలవు పెట్టి విహారయాత్రకు వెళ్లారన్నారు. వీరితోపాటు సోమయాజుల పల్లె, గంగాయ పల్లె, ముత్తరాయపల్లె పాఠశాలలో ఇద్దరు చొప్పున ఉపాధ్యాయులు పనిచేస్తుండగా, నిబంధనలకు విరుద్ధంగా వీరందరూ కూడా ఒకేసారి సెలవు పెట్టారన్నారు. వీరికి ప్రత్యామ్నాయంగా నంద్యాలం పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని మోడల్ ప్రాథమిక తరగతులకు ఒక పిఎస్ హెచ్ఎం, మరో ముగ్గురు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు ఉండగా, వీరిలో ఒక ఉపాధ్యాయుడు విహారయాత్రకు వెళ్ళగా, ఈ పాఠశాలలో ఒక్క పీఎస్ హెచ్ఎం ను మాత్రమే ఉంచి, మిగతా ఇద్దరిని విహార యాత్రకు వెళ్లిన వారి స్థానంలో డిప్యూటేషన్ పై నియమించారని పేర్కొన్నారు. ఇదే పాఠశాలలోని ఉన్నత తరగతులకు బోధించే ఆంగ్ల ఉపాధ్యాయుడు మెడికల్ లీవ్ లో ఉన్నారని, అలాంటి సందర్భంలో క్లస్టర్ ఉపాధ్యాయుడిగా నియామకం పొందిన ఉపాధ్యాయుడిని అక్కడే కొనసాగించాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల సహాయకుడిని విహారయాత్రకు వెళ్లిన వారి స్థానంలో నియమించారన్నారు. దీంతోపాటు మండల పరిధిలోని ఇతర కాంప్లెక్స్ లకు చెందిన ఉపాధ్యాయులను సైతం ఉత్సలవరం ప్రాథమిక పాఠశాల నుండి ఇద్దరినీ, శెట్టివారిపల్లె ప్రాథమిక పాఠశాల నుండి మరో ఇద్దరిని, మండల పరిధిలోని మరి కొంతమందిని ఖోఖో ఆటలాగ ఉపాధ్యాయులను విహారయాత్రకు వెళ్లిన వారి స్థానంలో అడ్డగోలుగా డిప్యూటేషన్ పై నియమించి మండలంలోని ఏ పాఠశాలలో కూడా విద్యార్థులకు పూర్తిస్థాయిలో బోధన జరగకుండా చేశారని ఆరోపించారు. ఇంతమంది ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై నియమిం చడమనేది మండల విద్యాశాఖ అధికారికి తెలియకుండా జరిగే పని కాదన్నారు. మండలంలోని ఒక ఉపాధ్యాయ సంఘం నాయకత్వంలో వీరందరూ విహారయాత్రలకు వెళ్లారని, నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల విధులకు సెలవులు పెట్టి వెళ్లాల్సిన ఆగత్యం ఏంటని ఆయన ప్రశ్నించారు. విజ్ఞాన, విహారయాత్రలో విద్యార్థులను భాగస్వాములు చేయకుండా, ఉపాధ్యాయులు మాత్రమే వెళ్లడం విడ్డూరంగా ఉందన్నారు. తుఫాను కారణంగా వరుస సెలవులు వచ్చి విద్యార్థులకు సిలబస్ కూడా పూర్తికాని సందర్భంలో విహారయాత్ర కోసం అడ్డగోలుగా సెలవులు పెట్టుకోవడం ఉపాధ్యాయులకు తగదని ఆయన పేర్కొన్నారు. ఈ సంఘటనపై , ఆర్జేడీ, జిల్లా కలెక్టర్ లకు ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన వివరించారు. తక్షణమే అధికారులు సంఘటనపై విచారణ చేపట్టి ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కడప నగర అధ్యక్షులు జాల సుమంత్, నగర అధ్యక్షులు అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూమాకు ఘన స్వాగతం పలికిన మాజీ జెడ్పిటిసి యామా గుర్రప్ప యామ శ్రీకాంత్.



**శిరివెళ్ల నవంబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్** శిరివెళ్ల మండల కేంద్రంలోని మాజీ జెడ్పిటిసి యామా గురప్ప మరియు ఆయన తనయుడు యామ శ్రీకాంత్ ఆకుతోట వీధిలో నిర్మించిన మరొక నూతన బిల్డింగును శనివారం బంధుమిత్రులు శ్రేయోభిలాషులు వేదమంత్రాలు వేద పండితుల ఆశీర్వచనాల మధ్య గృహప్రవేశం చేశారు.ప్రస్తుత సాంకేతిక సమాజానికి అనుగుణంగా నూతన టెక్నాలజీతో అత్యాధునిక హంగులు ఆర్భాటాలు వసతులు తదితర మాడ్రన్ బిల్డింగ్ నిర్మించి ప్రారంభోత్సవ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆళ్లగడ్డ తాలూకా టిడిపి యువనేత భూమ జగత్ విఖ్యాత రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పలువురు ప్రజా ప్రతినిధులు ప్రముఖులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.నూతన గృహప్రవేశానికి అతిధులుగా హాజరైన ప్రతి ఒక్కరికి పలు రకాల వంటకాలు వడ్డించి ఆతిథ్యం కల్పించారు. నూతన భవనాన్ని రంగురంగుల పూలతో అలంకరించి అందంగా ఆహ్లాదకరంగా సకల దేవతల ఆశీస్సులతో సానుకూల శక్తులతో నిండి ఉండేలా పవిత్రంగా తీర్చిదిద్దారు. వేద పండితుల మంత్రోచ్చరణలు ఆశీర్వాదం మధ్య మాజీ జెడ్పిటిసి, యామా గుర్రప్ప ఆయన తనయుడు టిడిపి యువ నాయకుడు యామా శ్రీకాంత్ కుటుంబ సభ్యులు గృహప్రవేశ కార్యక్రమాన్ని పూర్తి చేశారు.

# పాప ఆచూకీ 24 గంటలలోపే మిస్సింగ్ కేసు చేధించిన చాగలమర్రి పోలీసులు.......

**ఎస్ఐ సురేష్ నాయుడిని అభినందించిన చాగలమర్రి వాసూలు......**



**చాగలమర్రి , నవంబర్ 08( ప్రజా జ్యోతి న్యూస్ )** ఆళ్లగడ్డ నియోజకవర్గం చాగలమర్రి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 6వ తరగతి చదువుతున్న సుష్మ ప్రియ అనే బాలిక నిన్న అదృశ్యం కాగా పోలీసులు స్టింగ్ ఆపరేషన్ చేసి డ్రోన్ లను కూడా ఉపయోగించి కేవలం 24 గంటలలోపే ఆమె ఆచూకీ కనుగొని తల్లిదండ్రుల చెంతకు సురక్షితంగా చేర్చడం పట్ల పోలీసు వారిని చాగలమర్రి వాసులు అభినందించారు.

# ఇంటి ముందు డ్రైనేజీ శుభ్రంగా పెట్టుకోమని శిరివెళ్ల ఈవో అశ్విని కుమార్ సలహా ఇచ్చారు

**శిరివెళ్ల నవంబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్** గాదంశెట్టి సుబ్రహ్మణ్యం. విధినిర్వహణలో నీతి నిజాయితీ అంకిత భావం ఈఓ అశ్విని కుమార్ సొంతం. శిరివెళ్ల మండల కేంద్రంలోని శిరివెళ్ల మేజర్ గ్రామ పంచాయతీ ఈవో అశ్విని కుమార్ తనను ఎటువంటి డబ్బు లు ఇవ్వమని అడగలేదని ఇంటి ముందు ఉన్న డ్రైనేజీని శుభ్రంగా ఉంచుకోమని సలహా ఇచ్చినట్లు శిరివెళ్ల మెట్ట వద్ద నివసిస్తున్న గాదంశెట్టి సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. తన గురించి రాసే వారు సోషల్ మీడియాలో పోస్ట్ చేసేవారు తన అభిప్రాయం తీసుకోకుండానే పోస్టులు పెడుతున్నారని తన ఇంటి ముందు డ్రైనేజీ నీరు పొంగి పొర్లుతూ రోడ్డుపై పారుతుండగా ఈవో అశ్విని కుమార్ తన విధి నిర్వహణలో భాగంగా స్నేహపూర్వకంగానే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోమని తనకు సలహా ఇచ్చారని అన్నారు. సిరివెళ్ల గ్రామపంచాయతీ ఆఫీస్ వద్దకు పిలిచి నా ఇంటి ముందు ఉన్నటువంటి డ్రైనేజీ కాలువ నిండి రహదారిపైకి పొంగిపొర్లుతూ దుర్వాసన వెదజల్లుతుండగా శుభ్రం చేసుకోవాలని సూచించారని గాదంశెట్టి సుబ్రహ్మణ్యం తెలిపారు. స్థానికంగా అందుబాటులో లేని కారణంగా కొద్ది రోజులు ఆలస్యం అయినప్పటికీ తాను తన ఇంటి ముందు ఉన్న డ్రైనేజీ కాలువను గ్రామపంచాయతీ వారి నోటీసుల వరకు రాకుండానే శుభ్రం చేయించుకున్నట్లు పేర్కొన్నారు.యువకుడు ఉత్సాహవంతుడు నీతి నిజాయితీగా విధి నిర్వహణలో చురుకుగా వ్యవహరిస్తూ శిరివెళ్లలో బాధ్యతలు చేపట్టిన అతి తక్కువ సమయంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని అన్నారు. ఉన్నత విలువలు కలిగి ఉత్తమ అధికారిపై నిరాధారమైన ఆరోపణలు చేయడం బాధాకరమైన విషయం అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మగౌరవం దెబ్బతినేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం సమంజసం కాదని అన్నారు. సిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీలో గతంలో ఎవరూ చేయలేనంత డ్రైనేజీ శుభ్రత పనులు అతి తక్కువ కాలంలోనే ఈఓ అశ్విని కుమార్ చేశారని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# కడప జిల్లా నుంచి మొదటి అంతర్జాతీయ క్రీడాకారిణి శ్రీ చరణి

**- ఎమ్మెల్యే**



**నవంబర్ 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ కడప జిల్లా నుంచి** కడప జిల్లా నుంచి అంతర్జాతీయ క్రీడాకారిణి శ్రీ చరణ అని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్య రెడ్డి ప్రశంసల జల్లు కురిపించారు. కమలాపురం అమ్మాయి ప్రపంచకప్ గెలవడం గర్వకారణమన్నారు. తన తరఫున ప్రోత్సాహకం కింద శ్రీచరణికి ప్రకటించిన రూ.5 లక్షలను యువ క్రీడాకారులకు అందజేయమని చెప్పి మంచి మనసు చాటుకున్నారని కొనియాడారు.

# మాజీ స్పీకర్ తమ్మినేని ఇంట ఘనంగా అయ్యప్ప పడిపూజ కార్యక్రమం

**- రెండవ సారి కత్తె స్వామిగా మాలధారణ చేసిన యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్**
**- పూజా కార్యక్రమంలో పాల్గొన్న తమ్మినేని సీతారాం , వాణి దంపతులు**
**- పడిపూజలో పాటలు పాడి అలరించిన తమ్మినేని తనయుడు నాగ్**
**- అధిక సంఖ్యలో పాల్గొన్న భవానీలు , స్వాములు**





**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్ :**పిలిస్తే పలికే కలియుగ వరదుడు...శ్రీ ధర్మ శాస్త్ర.. హర హర పుత్రుడు అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం మాజీ స్పీకర్ , వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం ఇంట అంగరంగ వైభవంగా జరిగింది. తమ్మినేని తనయుడు , వైసిపి యువ నాయకులు అయినటువంటి తమ్మినేని చిరంజీవి నాగ్ రెండవ సారి కత్తె స్వామిగా అయ్యప్పమాలను ధరించారు. ఈ సందర్భంగా ఆమదాలవలస లో తన స్వగృహం వద్ద గురుస్వామి ఎడ్ల రమణయ్య ఆధ్వర్యంలో వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో తమ్మినేని సీతారాం, తోగరాం సర్పంచ్ , తమ్మినేని సతీమణి వాణీ సీతారాం సతీసమేతంగా పాల్గొని పూజలు చేశారు. అనంతరం వేద మంత్రాలతో అయ్యప్పస్వామికి పంచామృత అభిషేకం , నెయ్యాభిషేకం , పలు రకాల పండ్ల రసాలతో ,పుష్పాలతో అభిషేకం చేశారు. పడిపూజకు మండల నలుమూలల నుండి అయ్యప్ప గురు స్వాములు ,కన్నె స్వాములు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామియే శరణం అయ్యప్ప,స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామ స్మరణతో ఆ ప్రాంగణం అంతా మారు మ్రోగింది. స్వామిని స్మరిస్తూ తమ్మినేని చిరంజీవి నాగ్ స్వామి పాటలతో అలరించారు. 18 మెట్లను పూలతో అలంకరించి ,కర్పూర దీపాలు వెలిగించి పడి పూజ చేశారు. అనంతరం స్వాములందరికీ బిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్), కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దుంపల రామారావు, తమ్మినేని విద్యాసాగర్ ,స్వాములు ,భవానీలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుని మరణించిన సభ్యుల కుటుంబాలకు నష్టపరిహారం



**నవంబర్ 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఎవరైనా యాక్సిడెంట్ గా చనిపోయిన వారికి యాక్సిడెంట్లు డెత్తు కింద ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నటువంటి తెలుగుదేశం పార్టీ మంజూరు చేసినటువంటి కార్యక్రమంలో భాగంగా ఈరోజు పెండ్లిమర్రి మండలం కొత్త గిరి పల్లె గ్రామానికి చెందిన పేర్ల చిన్న మల్లారెడ్డి యాక్సిడెంట్ గా చనిపోయినందున మల్లారెడ్డి భార్య నారాయణమ్మ అలాగే మోయల్ల కాల్వ పంచాయతీ ఎస్ రామాపురం గ్రామానికి చెందిన తొండూరు బాదుల్లా చనిపోయినందున వారి భార్య ఫాతిమా గారికి ఈరోజు కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి చేతుల మీదుగా ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల చొప్పున చెక్కులు ఇవ్వడం జరిగినది.

# పేదల పాలిట పెన్నిధి ముఖ్యమంత్రి సహాయ నిధి

**:తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు,లంక నాగేశ్వరావు**



**జి.కొండూరు:(అక్టోబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు, కార్యదర్శి లంక నాగేశ్వరరావు మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదేశాల ప్రకారం ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా నే తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు, కార్యదర్శి లంక నాగేశ్వరరావు లు మాట్లాడుతూ...ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యవంతమైన వ్యక్తులతోనే ఆనందమయమైన సమాజం నిర్మించగలం మని వాటితోనే అత్యుత్తమ అభివృద్ధి సాధించవచ్చని.. .ఒక కుటుంబంలో ఎవరో ఒకరు అనారోగ్యానికి గురైతే ఆ కుటుంబం మొత్తం కలత చెందుతుందని, అటువంటి కష్ట సమయంలో “మీ కుటుంబాన్ని పెద్ద కొడుకుగా నేను ఆదుకుంటాను” అని మాటిచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఆ మాటకు తగ్గట్టుగానే ప్రతి బాధిత కుటుంబానికి అండగా నిలుస్తున్నారన్నారు.అలాగే వారి నాయకత్వంలో మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృషితో.. ముఖ్యమంత్రి సహాయ నిధి నిజంగా ప్రజల పాలిట పెన్నిధిగా మారిందన్నారు.ఎటువంటి వైషమ్యాలు లేకుండా, కేవలం మానవతా దృక్పథంతో, బాధితులకు అవసరమైన వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం ఉదారంగా ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని, జి.కొండూరు కు చెందిన ముత్యాల వీరాంజనేయ నాగ శరత్ కుమార్ కి 42,200 రూపాయలు అలాగే గంగినేని పాలెం గ్రామానికి చెందిన కొమ్మనబోయిన సైదులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 23,400 రూపాయలు చెక్కుల రూపంలో అందజేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగానే వారి కుటుంబ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# భారత స్వాతంత్ర్యానికి ప్రేరణనిచ్చిన వందేమాతరం గీతం కార్యక్రమం

**దుత్తలూరు నవంబర్ 8(ప్రజా జ్యోతి ప్రతినిధి)డి. ప్రసాద్** 150 ఏళ్ల స్ఫూర్తి యుగాన్ని పూర్తి చేసుకుంది. దేశభక్తిని నింపిన ఈ గేయాన్ని భావి తరాలకు చేరవేయడం మనందరి బాధ్యత...భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు శ్రీ.సిపారెడ్డి వంశీధర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు శనివారం నెల్లూరు జిల్లా దుత్తలూరు సిద్ధార్థ స్కూల్ నందు బిజెపి నేతలు, కార్యకర్తలు స్కూల్ పిల్లలు భక్తి శ్రద్ధలతో వందేమాతరం గీతాన్ని స్కూల్ పిల్లలు సామూహికంగా ఆలపించారు జాతీయ ఐక్యత, స్వాతంత్ర్య స్ఫూర్తిని ఐక్యతను ప్రజలకు తెలియజేద్దాం ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ దుత్తలూరు మండల అధ్యక్షులు లెక్కల వెంగళరెడ్డి భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షురాలు చీదర్ల శివ పార్వతి. భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి. అందే రామయ్య బిజెపి మండల ఉపాధ్యక్షులు పెసల కృష్ణ భారతీయ జనతా పార్టీ కలిగిరి మండలం ఇన్చార్జి మేకపాటి మాల్యాద్రి నాయుడు సిద్ధార్థ స్కూల్ ఉపాధ్యాయులు మిత్రబృందం సామూహిక. వందేమాతర



కార్యక్రమంలో పాల్గొన్నారు

# జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మాక్ అసెంబ్లీ కార్యక్రమం

**నవంబర్ 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** పట్టణంలోని జార్జ్ కోరోనేషన్ క్లబ్ నందు శనివారం జిల్లా స్థాయి మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారిలు పవిత్ర షంసుద్దీన్ ప్రారంభించారు. కడప ఉప విద్యాశాఖ అధికారి జి రాజగోపాల్ రెడ్డి, ప్రొద్దుటూరు ఉప విద్యాశాఖ అధికారి మీనాక్షి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి నియోజకవర్గం నుండి ఒక విద్యార్థిని ఎంపిక చేయుటకై ఈ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులు ఈనెల 26వ తేదీన అమరావతిలో జరిగే రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా నిర్వహించే స్టూడెంట్ అసెంబ్లీ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రతినిధిగా పాల్గొంటారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం నుండి ఆసిఫా (వైవిఎస్ మున్సిపల్ హై స్కూల్), పులివెందుల నియోజకవర్గం నుండి సలోని (జడ్పీహెచ్ఎస్ పులివెందుల), కడప నియోజకవర్గం నుండి రాజేశ్వరి (గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్), మైదుకూరు నియోజకవర్గం నుండి పి వీర ఉదయశ్రీ (జడ్పిహెచ్ఎస్ శెట్టివారివారిపల్లి), కమలాపురం నియోజకవర్గ నుండి తేజ నరసింహ చారి (జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ కమలాపురం), జమ్మలమడుగు నియోజకవర్గం నుండి



సంగీత (జడ్పీహెచ్ఎస్ బాయ్స్ ఎర్రగుంట్ల), బద్వేల్ నియోజకవర్గం నుండి యోగ వర్షిత (కేజీబీవీ బి కోడూరు) ఎంపికైనట్లు కార్యక్రమం కోఆర్డినేటర్ రాజగోపాల్ రెడ్డి, జిల్లా నోడల్ అధికారి బత్తిని చిట్టిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఎంఈఓలు శోభారాణి సావిత్రమ్మ, మైలవరం ఎంఈఓ చిట్టిబాబు, నేతాజీ సోషల్ క్లబ్ కన్వీనర్ భాస్కరరావు, గురుకుమార్, షాబుద్దీన్, వెంకట్ రాజు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భక్త కనకదాస 538 వ జయంతిని కలెక్టర్ ఆఫీస్ సునయన ఆడిటోరియంలో అంగరంగ వైభవంగా జరిగింది







**కర్నూలు నవంబర్ 08 (ప్రజాజ్యోతి న్యూస్) జిల్లా ప్రతినిధి** శ్రీ భక్త కనకదాస 538 జయంతిని పునస్కరించుకుని జిల్లా సంఘం ఆఫీసులో శ్రీ భక్త కనకదాసు జయంతిని జరుపుకొని బీసీ భవన్ దగ్గర శ్రీ భక్త కనకదాసు విగ్రహానికి పూలమాల వేసి అలాగే కలెక్టర్ ఆఫీస్ నందు సునయన ఆడిటోరియంలో మన సంఘం నాయకులు జిల్లా సంఘం గౌరవాధ్యక్షులు రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ రామచంద్రుడు సార్ గారు అసోసియేట్ ప్రెసిడెంట్ దర్గన్న గారు సెక్రెటరీ శివ నారాయణ గారు ట్రెజరర్ జిఎంకె మహేంద్ర దళిత రత్న అవార్డు గ్రహీత 57లాల జాతియ ఉపాధ్యక్షు సీ.జి శివయ్య ఉపాధ్యక్షులు చిన్న గిడ్డయ్య నగర కమిటీ గౌరవ అధ్యక్షులు కే రామలింగన్న కే నాగార్జున నగర కమిటీ అధ్యక్షులు మద్దిలేటి కల్లూరు రవి , బాలన్న, సురేషు, చెరుకులపాడు నాగమద్ది ప్రసాదు కులస్తులు తదితరులు పాల్గొన్నారు

# సామాజిక చీకటికి వెలుగిచ్చిన కనకదాసు కీర్తనలు బాపట్లలో జయంతి వేడుకలు

**బాపట్ల నవంబర్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** కనకదాసు జయంతి వేడుకలు బాపట్ల కలెక్టరేట్ లో ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ప్రధాన అతిథిగా పాల్గొని చిత్రపటానికి పూలమాలలు చేర్చి జ్యోతి ప్రదీప్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,కనకదాసు సాధించిన సాహిత్య, భక్తి, సంగీత సేవలు ప్రజలను చీకటి నుండి వెలుగులోకి తీసుకెళ్లినవని, ఆయన వ్రాసిన కీర్తనలు సామాన్యులకు అర్థమయ్యే భాషలో సామాజిక సందేశాలను చేరవేశాయని చెప్పారు. సమాజంలో ఉన్న అన్యాయాలపై ఆయన ధైర్యంగా పోరాడిన తీరు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.ఉడుపి శ్రీకృష్ణుని గుడి బయట కూర్చొని కీర్తనలు పాడిన కనకదాసు పట్ల గుడి గోడ పగిలి స్వామి విగ్రహం ఆయన వైపు తిరిగిన ఘట్టం వారి భక్తికి నిదర్శనమని కలెక్టర్ చెప్పారు. అధికారులు ప్రజల సమస్యలు వింటూ, సేవ భావనతో పనిచేస్తే సమాజంలో మార్పు తప్పక వస్తుందని అన్నారు.రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ, కనకదాసు 1509లో జన్మించి సుమారు 100 సంవత్సరాలు జీవించి, తన సంపద, అధికారాన్ని ప్రజల సేవకు అంకితం



చేశారని తెలిపారు.కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి శివలీల, వైద్య శాఖ అధికారి విజయమ్మ, పంచాయతీ అధికారి ప్రభాకర్, కురుప సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హిందూ ధార్మిక మహా సమ్మేళనానికి సాయిబాబు నాయుడికి ఆహ్వానం

– ఆహ్వానించిన ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసా నంద సరస్వతీ

**జి సిగడాం, ప్రజా జ్యోతి న్యూస్:** ఈ నెల 16 వ తేదీన పొందూరు మండలం కృష్ణాపురం ( గారపేట ) గ్రామం లో జరిగే హిందూ ధార్మిక మహా సమ్మేళనానికి తూర్పు కాపు రాష్ట్ర అధ్యక్షులు మక్కా సాయిబాబు నాయుడికి ఆహ్వానం లభించింది. ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసా నంద జి సిగడాం మండలం పెంట గ్రామములో సాయిబాబు నాయుడి గృహం నందు కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రిక అందజేశారు. వివిధ ఆశ్రమ పీఠాధిపతులు , ప్రజలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొంటారని శ్రీనివాసా తెలిపారు.






## మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం గృహప్రవేశంలో పాల్గొన్న టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వాసు



**నవంబర్ 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** పట్టణంలోని కోట వీధిలో వున్న మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో శనివారం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా టిడిపి అధ్యక్షులు రెడ్డెప్ప గారి శ్రీనివాసరెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి, టీడీపి సీనియర్ నాయకులు పుత్త నరసింహరెడ్డితో కలిసి పాల్గొన్నారు. శ్రీనివాసరెడ్డి, వరద రాజుల రెడ్డి గృహ ప్రవేశ పూజలో పాల్గొని నూతన గృహంలో సుఖశాంతులు, ఐశ్వర్యం నిండాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, గ్రామ ప్రముఖులు, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వివాహ నిశ్చితార్థ వేడుకల్లో ఎమ్మెల్యే వసంత



**జి.కొండూరు:(అక్టోబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడికి చెందిన కొట్టే బాలకోటేశ్వరరావు, విజయలక్ష్మి కుమారుడు రవిసాయినాథ్ – నీలిమల వివాహ నిశ్చితార్థ వేడుకలు శనివారం విజయవాడలో జరగగా, ఈ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్ చెరువులో గంగా దేవికి పూజలు

**బద్వేలు నవంబరు 8 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పెద్ద చెరువు పూర్తిస్థాయిలో నీరు చేరి పెద్ద చెరువు నిండి, అలుగు పారడటంతో, బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి, శనివారం గంగా దేవి కి పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా




వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బద్వేల్ చెరువు నీరు లేక వెలవెలబోయేదని బ్రహ్మ సాగర్ లో నీరు ఉండిన వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బ్రహ్మ సాగరకు నీటిని నింపి తద్వారా బద్వేల్ నియోజకవర్గం లోని అన్ని చెరువులతోపాటు బద్వేల్ చెరువును కూడా నీటిని నింపి రైతులను ఆదుకున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు, రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి ప్రభుత్వం కార్యకర్తకు ఆర్థిక భరోసా

**రామాపురం నవంబర్ 08 ప్రజా జ్యోతి** మండలంలోని కసిరెడ్డి గారి పల్లి పంచాయతీ శివశంకర పురం కు చెందిన టిడిపి కార్యకర్త నందెం వెంకటసుబ్బయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈయన టిడిపి సభ్యత్వం కార్డు ఉన్నందువలన రాష్ట్ర రవాణా మరియు యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంపసాదిరెడ్డి. రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి లు ఆదేశాల మేరకు టిడిపి ప్రభుత్వం ప్రమాద బీమా కింద



ఆర్థిక భరోసా ఐదు లక్షల రూపాయలు మృతిని భార్య నందేం అనసూయ. కుటుంబ సభ్యులకు శనివారం రాత్రి ఆమె స్వగృహములో చెక్కును అందజేశారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తన కుటుంబానికి ఆర్థిక భరోసా అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబు. రాష్ట్ర రవాణా మరియు యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డిలకు ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ నాయకుడు యూనిట్ ఇన్చార్జి అజాం భాష .టిడిపి కార్యకర్త ప్రసాదులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్: శివ శంకరాపురంలో బాధ్యత కుటుంబానికి చెక్కును అందిస్తున్న మండల టిడిపి మైనార్టీ నాయకుడు ఆజాం భాష.




## ‘చికిరి చికిరి’ సంచలనం

# 24 గంటల్లోనే ఇండియన్ రికార్డ్స్ బ్రేక్..!


మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ %-% బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ బడ్జెట్ చిత్రం ‘పెద్ది’ ఇప్పటికే మొదటి లుక్, గ్లింప్స్‌తోనే అంచనాలు మించేశాయి. తాజాగా రిలీజ్ అయిన ‘చికిరి చికిరి’ లిరికల్ సాంగ్ మాత్రం అక్షరాలా సంచలనం సృష్టిస్తోంది. శుక్రవారం విడుదలైన ఈ సాంగ్ 24 గంటల్లోనే 46 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి, ఇండియన్ సినిమా చరిత్రలోనే అత్యధిక వ్యూస్ అందుకున్న పాటగా కొత్త రికార్డు నెలకొల్పింది. కేవలం 13 గంటల్లోనే 32 మిలియన్ల వ్యూస్ సాధించడం మరో విశేషం. ఈ మాస్ బీట్‌కి సంగీతాన్ని అందించింది ఆస్కార్ అవార్డు గ్రహీత ఏ.ఆర్. రెహమాన్. ఆయన స్వరాలతో పాటకు కొత్త లెవెల్ ఎనర్జీ వచ్చింది. మోహిత్ చౌహాన్ గాత్రం, బుచ్చిబాబు సాహిత్యం, రెహమాన్ సంగీతం కలసి ప్రేక్షకులను ఊపేస్తున్నాయి. ‘చికిరి చికిరి’లో రామ్ చరణ్ ఎనర్జీకి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఆయన వేసిన మాస్ హుక్ స్టెప్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. హీరోయిన్ జాన్వీ కపూర్ సోయగాలు, స్టైలిష్ లుక్స్‌తో ఈ పాటకు మరింత అందాన్ని చేర్చాయి. మెగా అభిమానులకే కాకుండా, మ్యూజిక్ లవర్స్‌కి కూడా ఇది ఓ విజువల్ ఫీస్ట్‌గా మారింది. ఈ సాంగ్ విజయంతో ‘పెద్ది’పై అంచనాలు మరింతగా పెరిగిపోయాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సినిమా రేంజ్‌ను మార్చేశాయంటే అతిశయోక్తి కాదు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. మార్చి 27, 2026న ఈ భారీ పాన్ ఇండియా మూవీ థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఏఆర్ రెహమాన్ స్వరపరిచిన చికిరి చికిరి పాటను ‘మోహిత్ చౌహన్’ పాడారు. నవంబర్ 7న విడుదలైన ఈ పాటకు ఆడియన్స్ నుంచి క్రేజీ రెస్పాన్స్ వచ్చింది. పక్కా రూరల్ బీట్ తో రహమాన్ అందించిన మ్యూజిక్ కి ఆడియన్స్ తెగ ఫిదా అయ్యారు. సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఈ పాట వైబ్స్ వినిపిస్తున్నాయి. ఆలాగే, పాటలో రామ్ చరణ్ వేసిన గ్రేస్ ఫుల్ స్టెప్స్, జాన్వీ అందాలు అయితే నెక్స్ట్ లెవల్ అనే చెప్పాలి. దీంతో, ఈ పాటను రిపీట్ మోడ్లో వినేస్తున్నారు ఆడియన్స్. అయితే, ఈ నేపథ్యంలోనే సరికొత్త రికార్డ్స్ క్రియేట్ చేస్తోంది చికిరి సాంగ్. పెద్ది సినిమా నుంచి వచ్చిన మొదటిపాటకే ఈ రేంజ్ లో రెస్పాన్స్ రావడం పట్ల పెద్ది మేకర్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే మెగా ఫ్యాన్స్ కూడా హ్యాపీ ఫీలవుతున్నారు.




# నా ప్రియుడి కోసం తూటాకైనా ఎదురెళ్తా..

సోషల్ మీడియాలో ది గర్ల్‌ఫ్రెండ్ సినిమా టాక్ చూస్తుంటే రష్మిక మందన్నా ఖాతాలో మరో హిట్టు పడినట్లే కనిపిస్తోంది! మొన్నటివరకు థామా, ఇప్పుడు ది గర్ల్‌ఫ్రెండ్‌తో మంచి జోష్ మీదుంది. వీటన్నింటికన్నాముందు విజయ్ దేవరకొండ తో ఎంగేజ్‌మెంట్ న్యూస్‌తో వార్తల్లోకెక్కింది. తాజాగా ఓ చిట్‌చాట్‌లో తన భాగస్వామికి ఉండాల్సిన లక్షణాల గురించి మాట్లాడింది రష్మిక. ‘నిజాయితీగా చెప్పాలంటే నా భాగస్వామికి నన్ను లోతుగా అర్థం చేసుకునే శక్తి ఉండాలి. ప్రతి విషయాన్ని నావైపు నుంచి ఆలోచించి అవగాహన చేసుకోగలగాలి. పరిస్థితులను దాటుకుంటూ అన్నింటినీ అర్థం చేసుకుంటే చాలు. మనిషి మంచివాడై ఉండాలి. నాకోసం యుద్ధం చేయడానికి కూడా వెనుకాడనివాడై ఉండాలి. అలాంటి మనిషి కోసం నేను తూటాకైనా ఎదురెళ్తాను’ అని రష్మిక చెప్పుకొచ్చింది. డేటింగ్, పెళ్లి గురించి మాట్లాడుతూ.. యానిమేషన్ క్యారెక్టర్ నరుటోతో డేట్‌కు వెళ్తా.. విజయ్ దేవరకొండను పెళ్లి చేసుకుంటా.. అని చెప్పుకొచ్చింది. రష్మిక- విజయ్ అక్టోబర్‌లో నిశ్చితార్థం చేసుకున్నారు. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించనప్పటికీ పరోక్షంగా దానిగురించి మాట్లాడుతూనే ఉన్నారు. వీరి పెళ్లి వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఉండనున్నట్లు తెలుస్తోంది. వీళ్లిద్దరూ గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ చిత్రాల్లో జంటగా నటించారు.

# అతిపెద్ద ప్లాట్‌ఫాం.. ఎస్ఎస్ఎంబీ 29 ఈవెంట్ కోసం జక్కన్న ప్లాన్ అదిరిందంతే..!



గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి మహేశ్ బాబు కలయికలో రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 గ్లోబ్ ట్రోటర్‌గా ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో ఆఫ్రికన్ అడ్వెంచరస్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమారన్ మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే రిలీజ్ చేసిన పృథ్వీరాజ్ సుకుమారన్ పోస్టర్ వైరల్ అవుతోంది. జక్కన్న టీం ప్రస్తుతం క్లైమాక్స్ షూట్‌లో బిజీగా ఉన్నట్టు సమాచారం. కాగా ఎస్ఎస్ఎంబీ 29 టీం రామోజీఫిలింసిటీలో టైటిల్ లాంచ్ ఈవెంట్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. తాజా టాక్ ప్రకారం ఈవెంట్‌ను ఇదివరకెన్నడూ లేని విధంగా ప్లాన్ చేస్తోంది రాజమౌళి టీం. ఎస్ఎస్ఎంబీ 29 టైటిల్ లాంచ్ ఈవెంట్ ప్లాట్‌ఫాంను 130 అడుగుల వెడల్పు, 100 అడుగుల ఎత్తులో ఉండే విధంగా నిర్మిస్తున్నారట. ఇప్పటిదాకా ఏ సినిమా ఈవెంట్‌కు లేని విధంగా జక్కన్న తొలిసారి ఈ స్థాయిలో గ్రాండ్ ప్లాన్ చేస్తూ అభిమానులు, మూవీ లవర్స్‌కు ముందే చెప్పినట్టుగా విజువల్ ట్రీట్ ఇవ్వబోతున్నాడని అర్థమవుతోంది. హైదరాబాద్ శివారులోని రామోజీ ఫిలింసిటీలో నవంబర్ 15న సాయంత్రం 6 గంటల నుంచి గ్రాండ్ ఈవెంట్ షురూ కానుంది. ఈవెంట్ నేపథ్యంలో హైదరాబాద్‌లో ల్యాండ్ కూడా అయింది ప్రియాంకా చోప్రా. ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. రెండు పార్టులుగా రాబోతున్న ఈ చిత్రాన్ని 2027, 2029లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.




# ‘సైకో సిద్ధార్థ’గా నందు.. ఇవేం బూతులు!

టాలీవుడ్ నటుడు నందు, యామిని భాస్కర్ జంటగా నటిస్తున్న సినిమా ‘సైకో సిద్ధార్థ’.. అడల్ట్ కామెడీతో తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి తాజాగా టీజర్ విడుదల చేశారు. దర్శకుడు వరుణ్ రెడ్డి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో యామిని భాస్కర్, ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రి, మౌనిక వంటి వారు నటిస్తున్నారు. నిర్మాత శ్యామ్ సుందర్ రెడ్డితో పాటు నందు కూడా ఈ చిత్ర నిర్మాణంలో భాగస్వామిగా ఉన్నారు. తాజాగా విడుదలైన టీజర్‌ను చూస్తుంటే పూర్తిగా యూత్‌ను టార్గెట్ చేసుకుని తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఎక్కువగా బూతులతోనే టీజర్‌ను నింపేశారు. డిసెంబర్ 12న థియేటర్స్‌లోకి సైకో సిద్ధార్థ రానున్నాడు.




# ఓటీటీలో ‘కె- ర్యాంప్’.. అధికారిక ప్రకటన

టాలీవుడ్ నటుడు కిరణ్ అబ్బవరం నటించిన ‘కె- ర్యాంప్’ ఓటీటీలోకి రానుంది. ఈమేరకు అధికారికంగా ప్రకటన వచ్చేసింది. దీపావళి పండుగ కానుకగా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయం అందుకుంది. ఇందులో యుక్తి తరేజా, నరేష్ వీకే, సాయి కుమార్, కామ్నా జెఠ్మలానీ తదితరులు నటించారు. తొలిసారిగా డైరెక్టర్‌గా ఛాన్స్ దక్కించుకున్న జైన్స్ నాని ప్రేక్షకులను మెప్పించాడు. ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రాన్ని రాజేష్ దండా, శివ బొమ్మకు నిర్మించారు. ‘బుర్రపాడు ఎంటర్‌టైనర్’ అంటూ ‘కె- ర్యాంప్’ పోస్టర్‌ను ఆహా తెలుగు ఒక పోస్టర్ విడుదల చేసింది. నవంబర్ 15న ఓటీటీలో స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారికంగా ప్రకటించింది. బాక్సాఫీస్ వద్ద ఈ మూవీ రూ. 50 కోట్ల మార్క్‌ను చేరుకుంది. రాజశేఖర్ నటించిన ఆయుధం సినిమాలోని ‘ఇదేమిటమ్మా మాయ మాయ.. మైకం కమ్మిందా.. ఆ ఇంద్రలోకం నిన్ను నన్ను.. ఏకం కమ్మందా’ అనే సాంగ్‌ను కె ర్యాంప్‌లో రీక్రియేట్ చేసి మెప్పించారు. ఈ ఏడాదిలో షోషల్‌మీడియాను షేక్ చేసేలా చాలామంది రీల్స్ చేశారు. గతేడాది దీపావళికి ‘క’ సినిమాతో హిట్ అందుకున్న కిరణ్ అబ్బవరం... ఈ దీపావళికి ‘కె - ర్యాంప్’తో మరో విజయాన్ని దక్కించుకున్నారు. కుమార్ అబ్బవరం(కిరణ్ అబ్బవరం) రిచ్ కిడ్. ఎంసెంట్ ఫెయిల్ అవ్వడమే కాకుండా రోజు తాగుతూ..చిల్లరగా ప్రవర్తిస్తుంటాడు. కొడుకు మీద ప్రేమతో నాన్న(సాయి కుమార్) ఒక్క మాట కూడా అనలేకపోతాడు. జ్యోతిష్యుడు సలహాతో మెడిసిన్ చదివించేందుకు కొడుకును కేరళకు పంపుతాడు. అక్కడ కూడా ఇలాగే తాగుతూ ఎంజాయ్ చేస్తున్న కుమార్.. తొలి చూపులోనే క్లాస్‌మేట్ మెర్సీ(యుక్తి తరేజా)తో ప్రేమలో పడతాడు. మెర్సీ కూడా కుమార్‌ని ఇష్టపడుతుంది. ఇద్దరి ఫ్యామిలీకీ వీరి ప్రేమ విషయం చెప్పి పెళ్లి చేసుకోవాలనుకుంటారు. అదే సమయంలో మెర్సికి అరుదైన వ్యాధి పోస్ట్ ట్రామాటిక్ స్టెస్ డిజార్డర్ ఉందనే విషయం తెలుస్తుంది. ఆమెకు ఉన్న వ్యాదితో కుమార్‌కు ఎలాంటి ఇబ్బందులు ఎదురయ్యాయి? మెర్సీకి ఆ వ్యాది ఎలా సోకింది? దాని పరిష్కారం కోసం కుమార్ ఏం చేశాడు? ఈ కథలో నరేశ్ పాత్ర ఏంటి అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com